ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 05, ఆగష్టు 2022 16 పేజీలు



# మహాలక్ష్మీ నమోస్తుతే



ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త

శ్రావణ మాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలి. ఆ రోజున వీలు కాకపోతే తరువాత వచ్చే శుక్రవారాలలో కూడా ఈ వ్రతాన్ని చేసుకోవచ్చు. సువాసినులందరూ చేసే ప్రాభవ వ్రతం. శుక్రవారం రోజున జరుపుకునే వరలక్ష్మీవ్రతంతో ధన, కనక, వస్తు వాహనాది సమృద్ధులకు మూలం. శ్రావణ శుక్రవారం వ్రతాలతో పాపాలు తొలిగి లక్ష్మీ ప్రసన్నత కలుగుతుంది.

2లో...

# రహదారులతో.. రారాజు




**మూడు రాష్ట్రాలకు వారధిగా మన ఖమ్మం**

- గ్రీన్‌ఫీల్డ్ హైవేలతో పెరగనున్న కీర్తి
- ప్రారంభానికి సిద్ధమైన ఖమ్మం - సూర్యాపేట రహదారి
- వేగం పుంజుకున్న ఖమ్మం-దేవరపల్లి రహదారి పనులు
- ఖమ్మం కంఠంలో మరో హారంలా విజయవాడ- నాగపూర్ ఎక్స్‌ప్రెస్ హైవే
- రూ.14వేల కోట్లతో విజయవాడ-నాగపూర్ రోడ్డు పనులు
- హైదరాబాద్, విజయవాడ, వైజాగ్‌లకు ప్రయాణం ఇక సుఖవంతం

ప్రారంభానికి సిద్ధమైన ఖమ్మం-సూర్యాపేట రహదారి దృశ్యం



ఖమ్మం కంఠాన్ని భారతమాల అలంకరించబోతోంది. భారతమాల పరియోజనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన రహదారులకు ఇప్పుడు ఖమ్మం ప్రధాన అనుసంధానం కేంద్రంగా మారబోతోంది. రాష్ట్రీయ రహదారుల మాట ఎలా ఉన్నా గ్రీన్‌ఫీల్డ్, ఎక్స్‌ప్రెస్ హైవేలు ఖమ్మం గుండా వెళ్లనుండటంతో ఖమ్మం రూపురేఖలే మారబోతున్నాయి. ఇప్పటికే ఖమ్మం-సూర్యాపేట గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు పూర్తి కాగా ఖమ్మం-వైజాగ్ రోడ్డు పనులు ఊపందుకున్నాయి. మరోవైపు విజయవాడ-నాగపూర్ ఎక్స్‌ప్రెస్ వేకు కూడా మన ఖమ్మమే కనెక్టివిటీ కేంద్రంగా మారడంతో మూడు రాష్ట్రాలకు ఖమ్మం వారధిగా మారబోతోంది. ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

2 లో..

# గరిటెడైనా చాలు ఖరము పాలు

**గాడిద పాలల్లో ఔషధీయ గుణాలు**

- లీటర్ ధర రూ.7000లు
- తల్లిపాలతో సమానమైన పోషకాలు
- అనేక వ్యాధులు తగ్గుతున్నందున ఎగబడుతున్న జనం
- రాజానగరంలో డైరీ ఫాం మాదిరి డాంకీ ఫాం



అశ్వారావుపేట-ప్రభాతవార్త

"గంగిగోవుపాలు గరిటెడైనను చాలు.. కడివెడైననేమి ఖరము పాలు" అనే నానుడి మనం చిన్నప్పటి నుంచీ వింటున్నాం. ఖరము అంటే గాడిదనే విషయం తెలిసిందే. ఆవుపాలు శ్రేష్ఠమని, గాడిదపాలు పనికిరానివనే పోలికతో మన పూర్వీకులు ఆ సూక్తిని వాడుకలోకి తెచ్చారు. కానీ రోజులు మారాయి. ఆవుపాలు అలానే శ్రేష్ఠమైన "తల్లిపాల"తో పాటు..,ఇప్పుడు "ఖరము పాలు" కూడా బంగారంతో

2 లో..



స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు..

# అత్యంత వైభవంగా నిర్వహించాలి

**మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 4

ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవ ద్విసప్తాహంలో భాగంగా నిర్వహించే వేడుకలను జిల్లా వ్యాప్తంగా అత్యంత వైభవంగా నిర్వహించాలని ఈ ఉత్సవాల రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు

2వ పేజీలో...

# రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం పెట్టాలి

- సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియను తహసీల్దార్లు తనిఖీలు చేయాలి
- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్



16వ పేజీలో...

# రహదారులలో రారాజు

(మొదటి పేజీ తరువాయి..)

విద్యా, వైద్య రంగాలకు గుమ్మంగా ఉన్న మన ఖమ్మంకు రానున్న రోజుల్లో జాతీయస్థాయి హంగులు అమరబోతున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రధాన నగరాలకు ధీటుగా దినదినాభివృద్ధి చెందుతున్న ఖమ్మం ఇక రహదారుల్లో కూడా రారాజుగా మిగలబోతోంది. హైదరాబాద్-వైజాగ్ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో భాగం గా రూ.600 కోట్లతో పనులు ముమ్మరంగా సాగుతున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టును మూడు విభాగా లుగా విభజించగా అందులో మొదటి దశలో రూ.200 కోట్లతో సూర్యాపేట-ఖమ్మం రహదారి పనులను పూర్తి చేశారు. రెండవ దశలో ఖమ్మం-దేవరపల్లి రహదారి పనులు కూడా ఊపందుకున్నాయి. దేవరపల్లి-కొవ్వూరు పనులు కూడా పూర్తయితే వైజాగ్ - హైదరాబాద్‌ల నడుమ ప్రయాణం మరింత సుఖ వంతం కాబోతోంది. ఈ రోడ్డు నిర్మాణంలో హైదరా బాద్ నుండి వైజాగ్ వెళ్లడానికి ఉమ్మడి ఖమ ్మం జిల్లా వాసులకు సుఖ వంతం కానుంది. మొదటి దశలోనే ఖమ్మం- సూర్యాపేట గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు పూర్తి కావ డం శుభ సూచకంగా కాగా ఖమ్మం నుండి హైదరాబాద్ వెళ్ల డానికి ఒక్క గంట సమయంతగ్గేఅవకాశాలు ఏర్పడ్డాయి.

మరోవైపు విజయవాడ -నాగపూర్ రోడ్డుకు కేంద్రం రూ.14,666 కోట్లు కేటాయించటం కూడా ఖమ్మంకు కలిసొచ్చే అంశాలుగా చెప్పవచ్చు. విజయవాడలోని జక్కులపూడి వద్ద ప్రారంభం కానున్న ఈ ఎక్స్‌ప్రెస్ హైవే ఎర్రుపాలెం మీదుగా మన జిల్లాకు రానుంది. ఎర్రుపాలెం, పెద్దగోపారం, దెందుకూరు, ప్రొద్దుటూరు, కొదుమూరు మీదుగా వి.వెంకటాయపాలెం వరకూ చేర నుంది. వి.వెంకటాయపాలెం నుండి మహబూబాబాద్ వరంగల్, మంథని, మంచిర్యాల మీదుగా మహారాష్ట్ర వరకూ నిర్మాణం జరగనుంది. దీంతో ఈ ఎక్స్‌ప్రెస్ హైవేతో ఖమ్మం-విజయవాడల నడుమ వేల కిలోమీటర్ల దూరం తగ్గుతుండటంతో పాటు ఖమ్మం నుండి వరంగల్, కరీంనగర్, మహారాష్ట్రాకు వెళ్లడానికి కూడా దగ్గరిదారి కానుంది. మరోవైపు ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రా లను కలుపుతూ ఖమ్మం గుండా వైజాగ్ - హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ హైవే వెళుతుండగా మరోవైపు విజయవాడ - మహారాష్ట్రలకు రోడ్డు కలుపుతూ చేపట్టిన ఎక్స్‌ప్రెస్ హైవే కూడా అధికశాతం ఖమ్మం జిల్లాను టచ్ చేస్తూనే వెళుతుంది. దీంతో రవాణా పరంగా మూడు రాష్ట్రాలకు మన ఖమ్మం వారధిగా మారుతుండటం సంతోషకరమైన పరిణామంగా చెప్పవచ్చు. నేషనల్ హైవేల పుణ్యమాని భవిష్యత్తులో పలు పరిశ్రమలకు ఖమ్మం గుమ్మం అయ్యే అవకాశాలు లేకపోలేదు.

# గరిటెడైనను చాలు ఖరము పాలు

(మొదటి పేజీ తరువాయి..)

సమానమైనాయి. పదేళ్ళ లోపు వయసున్న బాలల్లో వచ్చే అనేక వ్యాధుల నివారణకు అంటే ప్రధానంగా ఆస్తమాకి దీన్ని మందుగా వాడటం మనలో చాలామందికి తెలుసు. గ్రామాల్లో గాడిదలను కాసేవారు ఇంటికి వచ్చి పాలుపిండి మరీ ఇచ్చి వెళ్ళడం కూడా నాలుగుపదుల వయసు పైబడిన వారికి పరిచయమైనదే. ఆ తరవాతి కాలంలో పుట్టిన దగ్గర్నుంచీ పిల్లలకు వివిధ వ్యాక్సిన్‌లు ఇవ్వడం మొదలయ్యాక.., ఈ మూడునాల్గు దశాబ్దాల కాలంలో గాడిదపాల ప్రశస్త్యం కనుమరుగైంది. కాగా ఇన్నాళ్ళకు మళ్ళీ దీని విలువని ప్రజలంతా గుర్తిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాజానగరం మండలం తోకాలమల్లంపల్లి గ్రామంలో (తూర్పుగోదావరి జిల్లా) ఓ యువ దంపతులు ఆవులు, గేదెల తరహాలో ఏకంగా "అక్షయ డాంకీఫాం" పేరుతో గాడిదల పెంపకం మొదలెట్టారు. వినడానికి ఇది ఆశ్చర్యంగా ఆసక్తికరంగా కూడా ఉంటుంది. అదే ఆసక్తితో ప్రభాతవార్త అసలిదేమిటనే దానిపై పరిశీలిస్తే చాలా విలువైన విషయాలు తెలిశాయి.

తల్లిపాలతో సమానంగా ఔషధీయ గుణాలు :

ఈ ఫాంలో మూడురకాల మేలైన గాడిదల జాతిని పెంచుతూ వాటి పాలతో కోట్లల్లో వ్యాపారం చేస్తున్నారు. ఇథియోపియన్ బ్రీడ్ ఇందులో ప్రధానమైంది. చూడ్డానికి గుర్రంలా కనిపిస్తుంది. గరిష్ఠంగా రోజుకి ఒకటిన్నర లీటర్ల పాలను ఇస్తుంది. మరోటి భారతీయ సంతతికి చెందిన "కలారి". ఇది 800 ఎంఎల్ ని మూడోది "కాట్వాడి"రకం. ఇది కేవలం రోజుకి 400 మిల్లీలీటర్ల పాలను అందిస్తుంది. రాజానగరం ఫాంలో ఈమూడు జాతులను పెంచుతూ పాల దిగుబడులు సాధిస్తు న్నారు. ప్రతీ 100 ఎంఎల్ పాలల్లో 49 క్యాలరీలు, 2 గ్రాముల ప్రొటీన్ (తల్లిపాలలో కేవలం 1 గ్రాము మాత్రమే ఉంటుంది), 6 గ్రాముల కార్బ్స్, 2గ్రాముల కొవ్వు పదార్థం, 7శాతం కాల్షియం (తల్లిపాలలో 3శాతం మాత్రమే), రిబోఫ్లోవిన్ 2శాతం, విటమిన్ "సి" "డి" కేసిన్‌ప్రొటీన్, మెగ్నీషియం, వంటి పోషకాలు గాడిద పాలల్లో ఇతోధికంగా ఉన్నట్లు శాస్త్రీయంగా ధృవీకరించినందున, వీటి వినియోగం విపరీతంగా పెరుగుతున్నది. ఈపాల వినియోగంమూలంగా వ్యాధినిరోధక శక్తి బాగా అభివృద్ధి చెందుతుంది. ఎలర్జీలు, జీర్ణాశయ వ్యాధులు తగ్గిపోతాయి. నైట్రిక్‌ఆక్సైడ్‌తో గ్లూకో మెటబాలిజం, ఇన్సులిన్ అభివృద్ధి చెంది "టైప్-2" మధుమేహ వ్యాధులు కూడా అదుపులో ఉంటాయని కూడా పలు అంతర్జాల జర్నల్స్ చెబుతున్నాయి. ఆర్థరైటిస్ అంటే కీళ్లవ్యాధులకు కూడా ఇది దివ్యౌషధమట. అంతేకాకుండా ఈ పాలలో చర్మ సౌందర్యాన్ని రెట్టింపుచేసే గుణాలున్నం దున..,సబ్బులు, ప్రత్యేక క్రీంలు తయారు చేస్తున్నారు. చారిత్రాత్మక "క్లియోపాట్రా" తన సౌందర్యాన్ని రక్షించుకునేందుకు గాడిదపాలతోనే రోజూ స్నానం చేసేదని ఈ జర న్ల్స్‌లో పేర్కొనడం విశేషం. అందువల్ల ఈ కాస్మొటిక్ ఉత్పత్తులకు అంతులేని గిరాకీ ఉన్నది. పాలేకాదు గాడిద మూత్రం కూడా విలువైనదేనట. ఇది అనేక చర్మసంబంధ వ్యాధుల నియం త్రణకు మందులుగా వాడుతున్నారు. ఇంత విలువైన సంపదని ఇప్పుడు ప్రత్యేక గాడిద ఫాం పెట్టిమరీ ప్రజలకు అందుబాటులోకి తేవడం నిజంగా వినూత్న ప్రయత్నమే. ఈ రాజానగరం ఫాంలో నిత్యం గాడిదలనుంచి తీసేపాలను కర్నాటక, కేరళ, అలానే ఆంధ్రాలోని పలు నగరాలతో పాటుగా తెలంగాణాకు చెందిన వారు కూడా తెచ్చుకుని వాడుకోవడం మొదలైంది. గాడిదలనుంచి వచ్చే పాలు చాలా తక్కువగా ఉంటాయి కాబట్టి, అందునా విపరీతమైన డిమాండ్ ఉండటంతో లీటర్ పాల ధర రూ.7000లు దాటిపోతున్నది. ఛిల్లింగ్ ప్యాకింగ్, పౌడర్ ఫాంలో కూడా మార్కెట్‌లో సరఫరా చేస్తున్నారు. పాలు తీసిన తరువాత 3 గంటల నుంచి 3 రోజుల దాకా మాత్రమే వీటిని కాపాడుకునే వీలున్నది. ఆ తరువాత వాటిలోని శక్తి నశించిపోతుందని, కాబట్టి సకాలంలోనే వినియోగదారులకు సరఫరా చేయడంతో శ్రమిస్తున్నామని, ఇందులో ఉన్న రవాణా సమస్యల దృష్ట్యా తాము దేశంలోని పలు మహానగరాలకు అత్యంత సమీపంలోనే మరిన్ని గాడిదల ఫాం లను ఏర్పాటు చేసేం దుకు ప్రణాళికలు సిద్ధం చేశామని వారు చెబుతున్నారు. "గంగిగోవుపాలతో పాటు ఖరము పాలూ గరిటెడైన చాలు" అని పాత కొటేషన్‌ని ఇప్పుడు మార్చుకుని తీరాల్సిందే.

# వజ్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

పిలుపునిచ్చారు. ఈ మేరకు ఖమ్మం కలెక్టరేట్ ప్రజ్ఞా సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, ఉన్నతాధికారులు, మున్సిపల్ కమిషనర్‌లు, మున్సిపల్ ఛైర్మన్లు, అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. వారికి కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశించిన కార్యక్రమాలను పటిష్ట ప్రణాళికతో చేప ట్టి విజయవంతం చేయాలని ఆదేశించారు. 8వ తేదీన స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహం, ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని, 9వ తేదీన ఇంటింటికి జాతీయ పతాకాల పంపిణీ ప్రారంభోత్సవం జరపాలని చెప్పా రు. ఆగస్టు 10న వజ్రోత్సవ వనమహోత్సవంలో భాగంగా గ్రామగ్రామాన మొక్కలు నాటడం ఫ్రీడమ్ పార్కుల ఏర్పాటు చేయాలని ఆగస్టు 11న ఫ్రీడమ్ రన్ నిర్వహించాలన్నారు. ఆగస్టు 12న రాఖీ దినోత్సవం సందర్భంగా వివిధ మీడియా సంస్థల ద్వారా ప్రత్యేక వజ్రోత్సవ కార్యక్రమాలను ప్రసారాలకు విజ్ఞప్తి చేయాలని సూచించారు. ఆగస్టు 13న విద్యార్థులు, యువకులు, పిల్లలు వివిధ సామాజిక వర్గాల భాగస్వామ్యంతో వజ్రోత్సవ ర్యాలీలు నిర్వ హించాలన్నారు. ఆగస్టు 14న సాయంత్రం సాంస్కృతిక సారధి కళాకారులచేత నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేక సాంస్కృతిక జానపద కార్యక్రమాలు ప్రత్యేకంగా బాణాసంచాతో వెలుగులు విరజిమ్మటం వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు యధావిధిగా నిర్వహించాలని చెప్పారు. ఆగస్టు 16న ఏక కాలంలో ఎక్కడివారక్కడ తెలంగాణ వ్యాప్తంగా సామూహిక గీతాలాపనలు చేయాలన్నారు. సాయంత్రం కవి సమ్మేళనాలు, ముషాయిరాలు నిర్వహించాలన్నారు. ఆగస్టు 17న రక్తదాన శిబిరాల నిర్వహణ, 18న ఫ్రీడమ్ కప్ పేరుతో క్రీడల నిర్వహణ, ఆగస్టు 19 దవాఖానాలు, వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలు, అనాథశరణాలయాలు, జైళ్ల లో ఖైదీలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేయాలని మంత్రి వివరించారు. ఆగస్టు 20న దేశ భక్తిని, జాతీయ స్ఫూర్తిని ప్రకటించే విధంగా ముగ్గుల పోటీలు చేపట్టాలని చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని సూచించారు. ఆగస్టు 21న అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో పాల్గొంటానని మంత్రి పేర్కొన్నారు. ఆగస్టు 19న ఎల్.బి. స్టేడియంలో వజ్రో త్సవ ముగింపు వేడుకలు జరుగుతాయని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్య క్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు అంతా కలిసికట్టుగా పాల్గొనాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, అదనపు కలెక్టర్లు స్నేహలత, మధుసూధన్, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, జెడ్పీ సీఈవో అప్పారావు, డీఆర్‌డీఏ పిడి విద్యాచందన, అదనపు డీసీపీ శబరీష్, మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ ఛైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు.

# ముదిరిన గులాబీ పిచ్చి

**- త్రివర్ణపతాకంలో ధవళవర్ణం మాయం**

**- అత్యుత్సాహం ప్రదర్శించిన రేగా సైన్యం**

**- తీవ్రంగా ఖండించిన ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**




**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు4 :**

గులాబీపిచ్చి బాగాముదిరింది. సృష్టిలో ఉన్న రంగులన్నీ గులాబీమయం కావాలనుకున్న గులాబీదండు.. జాతీయజెండాను కూడా ఘోరంగా అవమానించే స్థాయిలో సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు దేశవ్యాప్తంగా ప్రతిగడపను తట్టిలేపేందుకు రాజకీయపార్టీలకు అతీతంగా ప్రతి పౌరుడిలోని దేశభక్తిని తట్టిలేపుతుంటే తెలంగాణ రాష్టంలో అధికార టీఆర్ఎస్‌పార్టీకి అనుకూలంగా ఉన్న టీఆర్ఎస్‌పార్టీ అభిమాని జాతీయజెండా రంగులనే మార్చేశాడు. అభిమానం వెర్రితలలు వేస్తే ఇలా ఉంటుందా.. అనిపించేలా త్రివర్ణ పతాకంలోని ధవళవర్ణానికి తాను అభిమానించే గులాబీపార్టీ రంగులు పులిమి ఏకంగా సోషల్‌మీడియాలో పోస్ట్ చేశాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పినపాక నియోజకవర్గంలో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగాకు వీరాభిమానిగా ఉన్న పినపాక మండలం సీతంపేటకు చెందిన సంతోష్‌కుమార్ సామాజిక మాధ్యమమైన ఫేస్‌బుక్‌లో రేగాసైన్యం పేరున నడుస్తున్న ఓపేజీని పోస్టుకు వేధికగా మార్చుకున్నాడు. తన పైత్యానికి మరింత వెర్రిని జోడించి జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా గులాబీ వర్ణం కలిగిన త్రివర్ణ పతాకానికి రెండు వైపులా మహనీయుడు పింగళి వెంకయ్య చిత్రపటంతోపాటు ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు చిత్రపటాన్ని జోడించి సోషల్‌మీడియాలో పోస్ట్ చేయడంతో పెద్ద దుమారానికి తెరలేపింది. జాతీయజెండాను రేగా అవమానించారంటూ విభిన్న మాధ్యమాల్లో పెద్ద ఎత్తున పోస్టులు వెలుగుచూశాయి. స్వీయనియంత్రణ కోల్పోయి సామాజిక మాధ్యమాల్లో శృతిమించిన పోస్టులు వస్తున్నాయంటూ ఇటీవల సాక్షాత్తు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తీవ్రవ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఫేస్‌బుక్‌లో రేగాసైన్యం జాతీయజెండాను అవమానించే రీతిలో రంగులుమార్చి పెట్టిన పోస్టుకు పెద్ద ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ అంశంపై ప్రతిపక్ష పార్టీలు రేగాపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తాయి. టీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలు చేసిన ఈ పోస్టును ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తీవ్రంగా ఖండించారు. అనేక సందర్భాల్లో గులాబీ సామాజిక మాధ్యమాల్లో వస్తున్నటువంటి వివిధ వ్యాఖ్యలను నియంత్రించేలా గట్టిచర్యలు తీసుకున్నామన్నారు. ప్రస్తుతం జరిగిన ఘటనపై కూడా వివాదస్పదంగా జాతీయ జెండాపట్ల అవమానకరమైన పోస్టుపెట్టిన సంతోష్‌కుమార్‌తో కూడా తగురీతిలో స్పందించనున్నట్లు ఆయన తెలిపారు.

# మహాలక్ష్మీ నమోస్తుతే

(మొదటి పేజీ తరువాయి..)

వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించే రోజున ఉదయాన్నే లేచి తలస్నానం చేసి ఇంటిని శుభ్రం చేసుకోవాలి. ఇంట్లోని పూజా మందిరంలో ఒక మండపాన్ని ఏర్పాటు చేసుకొని ఆ మండపం పైన బియ్యపు పిండితో ముగ్గువేసి కలశ స్థాపన చేసుకోవాలి. అమ్మవారి ఫొటో లేదా రూపును తెచ్చుకొని అమర్చుకోవాలి. పూజా సామాగ్రి, తోరాలు, అక్షతలు, పసుపు గణపతిని ముందుగానే సిద్ధంచేసుకోవాలి.

...వరలక్ష్మీ సాక్షాత్కారం...

వరలక్ష్మీ వ్రతానికి ఆది దేవతైన వరలక్ష్మీదేవి ఒకనాటి రాత్రి సమయంలో చారుమతికి కలలో సాక్షాత్కరించింది. ఓ చారుమతీ ఈ శ్రావణ పౌర్ణమి నాటికి ముందు వచ్చే శుక్రవారం నాడు నన్ను పూజించి... నీవు కోరిన వరాలు, కానుకలను ఇస్తానని చెప్పి అతర్థానమైంది. చారుమతి సంతోషించి.. హే జననీ! నీ కృపా కటాక్షాలు కలిగిన వారు ధన్యులు. వారు సంపన్నులుగా, విద్వాంసులుగా మన్ననలు పొందుతారు. ఓ పావనీ! నా పూర్వజన్మ సుకృతం వల్ల నీ దర్శనం నాకు కలిగింది. అని పరిపరి విధాలుగా వరక్ష్మీదేవిని స్తుతించింది. అంతలోనే మేల్కొన్న చారుమతి అదంతా కలగా గుర్తించి తన కలను భర్తకు, అత్తమామలకు తెలియజేసింది. వారు చాలా సంతోషించి చారుమతిని వరలక్ష్మీవ్రతాన్ని చేసుకోమని చెప్పారు. పురంలోని మహిళలు చారుమతి కలను గురించి విని వారు కూడా పౌర్ణమి ముందు రాబోయే శ్రావణ శుక్రవారం కోసం ఎదురు చూడసాగారు. శ్రావణ శుక్రవారం రోజున స్త్రీలందరూ ఉదయాన్నే లేచి తలారా స్నానంచేసి పట్టువస్త్రాలు ధరించి చారుమతి గృహానికి చేరుకున్నారు. చారుమతి తన గృహంలో మండపం ఏర్పాటు చేసి ఆ మండపంపై బియ్యం పోసి పంచ పల్లవాలైన రావి, జువ్వి, మర్రి, మామిడి, ఉత్తరేణి మొదలైన ఆకులతో కలశం ఏర్పాటు చేసి వరలక్ష్మీదేవిని సంకల్ప విధులతో సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్ధసాధికే శరణ్యే త్రయంబకే దేవీ నారాయణీ నమోస్తుతే! అంటూ ఆహ్వానించి ప్రతిష్ఠించింది. అమ్మవారిని షోడశోపచారాలతో పూజించి, భక్ష్య, భోజ్యాలను నివేదించారు. తొమ్మిది పోగుల తోరాన్ని చేతికి కట్టుకుని ప్రదక్షిణ నమస్కారాలు చేశారు. మొదటి ప్రదక్షిణ చేయగానే కాలి అందియలు ఘల్లు ఘల్లున మోగాయి. రెండో ప్రదక్షిణ చేయగానే హస్తాలకు నవరత్న ఖచిత కంకణాలు ధగధగ మెరవసాగాయి. మూడో ప్రదక్షిణ చేయగానే అందరూ సర్వాభరణ భూషితులయ్యారు. వారు చేసిన వరలక్ష్మీవ్రతం ఫలితంగా చారుమతి గృహంతో పాటు ఆ పట్టణంలో ఇతర స్త్రీల ఇళ్లు కూడా ధన, కనక, వస్తు వాహనాలతో నిండిపోయాయి. వారి వారి ఇళ్ల నుండి గజ తరుగ, రథ వాహనాలతో వచ్చి ఇళ్లకు తీసుకెళ్లారు. వారంతా మార్గమధ్యంలో చారుమతిని వేనోళ్ల పొగుడుతూ ఆమెకు వరలక్ష్మీదేవి కలలో సాక్షాత్కరించి అనుగ్రహించగా ఆమె చేసిన వ్రతంతో తమని కూడా మహద్భాగ్యవంతులను చేసిందని ప్రశంసించారు. వారంతా ఏటా వరలక్ష్మీవ్రతం చేసి సకల సౌభాగ్యాలతో సిరి సంపదలతో కలిగి సుఖజీవనం గడిపి ముక్తిని పొందారు.

అధాంగపూజః పువ్వులు లేదా అక్షతలతో కలశానికి పూజ చేయాలి

చంచలాయై నమ: - పాదౌ పూజయామి

చపలాయై నమ: - జానునీ పూజయామి

పీతాంబరాయైనమ:-ఉరుం పూజయామి

కమలవాసిన్యైనమ: - కటిం పూజయామి

పద్మాలయాయైనమ: - నాభిం పూజయామి

మదనమాత్రేనమ: - స్తనౌ పూజయామి

కంబుకంఠ్యై నమ: - కంఠం పూజయామి

సుముఖాయైనమ: - ముఖం పూజయామి

సునేత్రాయైనమ:-నేత్రౌపూజయామి

రమాయైనమ: - కర్ణౌ పూజయామి

కమలాయైనమ: - శిరం పూజయామి

శ్రీవరక్ష్మైనమ: - సర్వాణ్యంగాని పూజయామి

(పుష్పాలతో అమ్మవారిని ఈ అష్టోత్తర శతనామాలతో పూజించాలి)

# తల్లాడలో 623 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

*తల్లాడ, ఆగస్టు 4, ప్రభాతవార్త*

కర్నాటక రాష్ట్రం నుండి రెండు లారీల బియ్యం ఖమ్మం సరిహద్దుల నుండి వస్తున్న 100 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అదికారులు గురువారం తెల్లవారు ఝూమున తల్లాడ మర్కెట్ తనిఖీ కేంద్రం వద్ద స్వాదీనం చేసుకున్నారు వారి కథనం ప్రకారం కర్నాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా పంతల్ గ్రామం నుండి 563 క్వింటాళ్లతో రెండు లారీలు బియ్యంతో వస్తున్నట్లు సమాచారం అందుకున్న అధికారులు చెక్‌పోస్టు వద్దకు రాగానే ఆపి తనిఖీ చేయగా



రేషన్ బియ్యం అని తేలడంతో వాటిని వైరా సివిల్ సప్లై గోడౌన్‌కు తరలించేందుకు సిద్దమౌతుండగా ఖమ్మం సరిహద్దు గ్రామం నుండి డిసిఎం వ్యాన్‌లో వంద క్వింటాళ్ల బియ్యంతో వసు్తండగా దానిని కూడా స్వాదీనం చేసుకుని గోదాంకు తరలించారు. కర్నాటక రాష్ట్రం నుండి వస్తున్న లారీలు తూర్పుగోదావర జిల్లాకు చెందినవి కాగా, డిసిఎం వ్యాను ఎన్‌టిఆర్‌జిల్లా పెనుగ్రంచిపోలుకు చెందిందిగా బియ్యాన్ని కాకినాడకు తరలిస్తున్నారని అధికారులు తెలిపారు ఈ దాడుల్లో సివిల్ సప్లై డిటిలు అబ్దుల్ నిజార్, విజయ్‌బాబు, గిర్దావర్లు మదుసూధన్, పవన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# అజ్మీర తండాకు రెండేళ్ల నుంచి మిషన్ భగీరథ నీళ్లు లేవు

**కలుషిత నీటితో గిరిజన ప్రజలకు రోగాలు**

**పట్టించుకోని మిషన్ భగీరథ అధికారులు**

*తిరుమలాయపాలెం ప్రభాతవార్త*

ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని బాధలు పడ్డాక ప్రత్యేక రాష్ట్రం కోసం ఎంతో మంది విద్యార్థుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో కొంతమంది నిర్లక్ష్య అధికారుల వల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. తెలంగాణ ప్రజలు




నీళ్ల లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని దూర ప్రాంతాల నుండి నీళ్ల కోసం బాధపడ్డ ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి ప్రజలకు స్వచ్ఛమైన శుద్ధి చేసిన తాగునీరు అందించేందుకు ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా పెద్దఎత్తున చేపట్టిన పథకం



క్షేత్రస్థాయిలో ప్రజలకు అందటం లేదు. మండలంలోని అజ్మీరతండాకు రెండు సంవత్సరాల నుండి మిషన్‌భగీరథ ద్వారా పెద్దఎత్తున చేపట్టిన పథకం క్షే త్రస్థాయిలో ప్రజలకు అందటం లేదు. మండలంలోని అజ్మీరతండాకు రెండు సంవత్సరాల నుండి మిషన్ భగీరథ నీళ్ల రాక ఎన్నో అవస్థలు పడుతున్నారని స్థానిక సర్పంచ్ బానోత్ రవి ఆరోపిస్తున్నారు. తండా పక్కనే చెరువులో ఉన్న బావినీళ్ల వర్షాకాల సీజన్ కావడంతో బావి నీళ్ల వరపు నీటితో కలుషితం అయ్యాయి. చెరువు నీళ్ల తాగడం వలన గిరిజన ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా నీళ్ల వస్తున్నాయని అధికారులు దాటవేస్తున్నారు. స్థానిక సర్పంచ్ బానోత్ రవి, మిషన్ భగీరథ నీళ్ల రాకపోవడంతో ప్రజలు ప్రైవేట్ మినరల్ వాటర్‌ప్లాంట్‌లపై ఆధారపడి మంచినీళ్లను డబ్బులు పెట్టి కొనుక్కొని తాగుతున్నారు. కొంతమంది పేద ప్రజలు కలుషిత నీటిని తాగి రోగాల బారినపడుతున్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రజలకు భగీరథ ద్వారా అందిస్తున్న నీరు సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల పలు



గ్రామాల్లో నీళ్ల చేరట్లేదు, గేటు వాల్ లీక్ అవ్వడం వల్ల అవి మరమ్మతులు చేయకపోవడంతో వర్షపు నీరు మురుగునీరు, గేట్‌వాల్‌లోకి చేరి మంచినీరు కలుషితం అవుతున్నాయి. ప్రజలకు కలుషిత నీరు చేరుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని గిరిజన ప్రజలు కోరుతున్నారు.

# నేడు శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం

*వైరా, ఆగస్ట్04, ప్రభాతవార్త:*

వరలక్ష్మి వ్రతానికి ఆది దేవత అయిన వరలక్ష్మిదేవి ఒకనాటి రాత్రి సమయంలో చారుమతికి కలలో సాక్షాత్కరించింది. ఓ చారుమతి ఈ శ్రావణ పౌర్ణమి నాటికి ముందు వచ్చే శుక్రవారం నాడు నన్ను పూజించు. నీవు కోరిన వరాలు, కానుకలను ఇస్తామని చెప్పి అంతర్ధానమైంది. చారుమతి సంతోసించి హే జననీ! నీ కృపా కటాక్షములు కలిగిన వారు ధన్యులు. వారు సంపన్నులుగా, విద్యాంసులుగా మన్ననలు పొందుతారు. ఓ పావనీ! నా పూర్వ జన్మ సుకృతం వల్ల నీ దర్శనం నాకు కలిగింది "అని పరిపరివిధాల వరలక్ష్మిదేవిని స్తుతించింది. అంతలోనే చారుమతి మేల్కొని, అదంతా కలగా గుర్తించి తన కలను భర్తకు, అత్తమామలకు తెలియ జేసింది. వారు చాలా సంతోషించి చారుమతిని వరలక్ష్మి వ్రతాన్ని చేసుకోమని చెప్పారు. ఊరిలోని వనితలు చారుమతి కలను గురించి విని వారు కూడా పౌర్ణమి ముందు రాబోయే శ్రావణ శుక్రవారం కోసం ఎదురుచూడసాగారు. శ్రావణ శుక్రవారం రోజున పట్టణంలోని స్త్రీలందరూ ఉదయాన్నే లేచి తలారా స్నానం చేసి పట్టు వస్త్రాలు ధరించి చారుమతి గృహానికి చేరుకున్నారు. చారుమతితోనే గృహంలో మండలం ఏర్పాటు చేసి ఆ మండపంపై బియ్యం పోసి పంచపల్లవాలైన రావి, జువ్వి, మర్రి, మామిడి, ఉత్తరేణి మొదలైన ఆకులతో కలశం ఏర్పాటు చేసి వరలక్ష్మి దేవిని సంకల్ప విధులతో సర్వమాంగళ మాంగళ్వేశివే సర్వార్ధసాధికే శరణ్యే త్రయంబకే దేవి నారాయణి నమోస్తుతే!! అంటూ ఆహ్వానించి ప్రతిష్టించింది. అమ్మవారిని షోడశశోపచారాలతో పూజించారు. భక్ష్య, భోజ్యాలను నివేదించారు. తొమ్మిది పోగుల తోరాన్ని చేతికి కట్టుకున్నారు. ప్రదక్షిత నమస్కారాలు చేశారు. మొదటి ప్రదక్షిణ చేయగానే కాలి అందియలు ఘల్లుఘల్లున మ్రోగాయి. రెండవ ప్రదక్షిణ చేయగానే హస్తాలకు నవరత్న ఖచిత కంకణాలు ధగధగా మెరవసాగాయి. మూడవ ప్రదక్షిణ చేయగా అందరూ సర్వాభరణ భూషితులయ్యారు. వారు చేసిన వరలక్ష్మి వ్రతం ఫలితంగా చారుమతి గృహంతో పాటు ఆ పట్టణంలో ఇతర స్త్రీల ఇళ్ళు కూడా ధన, కనక, వస్తు వాహనాలతో నిండిపోయాయి. ఆయా స్త్రీల ఇళ్ల నుండి గజతరగరథ వాహనాలతో వచ్చి వారిని ఇళ్లకు తీసుకెళ్లారు. వారంతా మార్గమదనయంలో చారుమతిని వేనోళ్ళ పొగుడుతూ ఆమెకు వరలక్ష్మిదేవి కలలో సాక్షాత్కరించి అనుగ్రహించగా ఆమె వరలక్ష్మి వ్రతంతోతమని కూడా మహాద్భాగ్యవంతులను చేసిందని ప్రశంసించారు. వారంతా ప్రతి సంవత్సరం వరలక్ష్మి వ్రతం చేసి సకల సౌభాగానయలతో సిరిసంపదలు కలిగి సుఖ జీవనం గడిపి ముక్తిని పొందారు. మునులారా...శివుడు పార్వతికి ఉపదేశించిన ఈ వరలక్ష్మి వ్రత విధానాన్ని సవిస్తరంగా మీకు వివరించాను. ఈ కథ విన్నా, ఈ వ్రతం చేసినా ఈ వ్రతం చేసినప్పుడు చూసినా కూడా సకల సౌభాగ్యాలు, సిరి సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని సూతమహాముఇ శౌనకాది మహార్షులకు చెప్పారు. ఈ కథ విని అక్షతలు శిరసుపై వేసుకోవాలి. ఆ తరువాత ముత్తైదువులకు తాంబూలాలు ఇవ్వాలి. అందరికీ తీర్థప్రసాదాలు ఇచ్చి పూజ చేసిన వారు కూడా తీర్థ ప్రసాదాలు తీసుకోవాలి. అమ్మవారికి పెట్టిన నైవేద్యాన్ని తినేయాలి. రాత్రి ఉపవాసం ఉండాలి. భక్తితో వేడుకుంటే వరాలందించే తల్లి వరలక్ష్మి దేవి. ఈ వ్రతాన్ని ఆచరించడానికి ఏ నిష్టలు, నియమాలు, మడులు అవసరం లేదు. నిశ్చలమైన బక్తి, ఏకాగ్రచిత్తం ఉంటే చాలు. వరలక్ష్మి వ్రతం ఎంతో మంగళకరమైంది. ఈ వ్రతాన్ని చేయడం వలన లక్ష్మీదేవి కృప కలిగి ఐశ్వర్యం లభిస్తుంది. సకల శుభాలు కలుగుతాయి. స్త్రీలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం ఆచరించడం తప్పనిసరి. లక్ష్మీదేవి సంపదలనిచ్చే తల్లి. సంపదలకంటే కేవలం ధనం మాత్రమే కాదు. ధాన్య సంపద, పశు సంపద, గుణ సంపద, జ్ఞాన సంపద మొదలైనవి ఎన్నో ఉన్నాయి. వర అంటే

## నేరాలు-దారుణాలు

### విద్యుదాఘాతానికి పాడి గేదెలు మృతి

*దమ్మపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త:*





అడవి జంతువుల కోసం వేటగాళ్ళు పెట్టిన కరెంట్ తీగలు తగిలి రెండు పాడిగేదెలు మరణించిన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని ముష్టిబండ నుండి వడ్లగూడెం వెళ్ళే దారిలో గల పామాయిల్ తోట పక్కన గల గట్టు వద్ద అడవి పందులు, దుప్పుల కోసం కొందరు వ్యక్తులు కరెంట్ తీగలు ఏర్పాటు చేశారు. కాగా రైతులు కాకర్ల శివరామకృష్ణ, జావిడ్‌లకు చెందిన పాడి గేదెలు మేత కోసం అటువైపుగా వెళ్ళగా కరెంట్ వైర్‌లు తగలడంతో విద్యుత్‌ఘాతానికి గురైన గేదెలు అక్కడికక్కడే మరణించాయి.

### రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



*కూసుమంచి ఆగస్టు 4 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు రామసహాయం మాధవిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వంత ప్రయోజనాలకు కాంట్రాక్టుల కోసం బిజేపీ పార్టీలో చేరే రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని, కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకుని పార్టీలో పదవులతో పాటు ఆస్తులు కూడాపెట్టుకుని పార్టీ ఆపద సమయంలో పార్టీని వీడి వెళ్లే వారు నీతులు చెప్పకూడదు అని అన్నారు. టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డిని విమర్శించే అర్హత పార్టీ మారే మీకు లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.డి.ఖలీం, ఆలేటి రాంబాబు, అద్దంకి శ్రీధర్, బానోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

### కొర్రతండాలో మంచినీటి వనరులలో క్లోరినేషన్

*కామేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:*



కామేపల్లి పంచాయితీ పరిది లోని కొర్రతండాలో నీటి కోసం వినియోగిస్తున్న బావిలో సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, పంచాయితీ కార్యదర్శి పెంద్ర అనిల్ కుమార్ సారథ్యంలో పంచాయితీ సిబ్బంది గురువారం క్లోరినేషన్ నిర్వహించారు.అదే విధంగా పంచాయితీ పరిధిలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలలు,మండల కార్యాలయాలు,గిరిజన బాలికల హాస్టల్ నందు దోమల నివారణకు ముమ్మరంగా ఫాగింగ్ నిర్వహించారు.సీసీరోడ్ల పై నీరు ఆగ కుండా తగిన చర్యలు తీసుకోవడం జరిగింది.కామేపల్లి సీఎస్ఐ చర్చి సీసీ రోడ్డు నందు నీరు ఆగిస్థానికులు తీవ్ర ఇబ్బందులు గురౌతున్న నేపథ్యంలో పంచాయితీ పాలకవర్గం స్పందించి నీరు ఆగకుండా సీసీ డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేసి సమస్యను పరిష్కరించారు.దీంతో స్దానికులు హర్షం వ్యక్తం చేశారు.

### వీరస్వామి మృతి తీరని లోటు

*కామేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:*

ముచ్చర్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవుండ్ల సీతారాములు తండ్రి వీరస్వామి దశదిన కర్మలో గురువారం పాల్గొని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, గింజల నర్సింహారెడ్డి, బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్, దమ్మాలపాటి సత్యనారాయణ, నల్లమోతు లక్ష్మయ్య, దాసరి శ్రీను,సిరిపురపు రవి,గాడేపల్లి నర్సయ్య, కనకపూడి వీరస్వామి, ఐలయ్య, ముక్తి సాంబశివరావు, ఆలోత్ మోహన్, మాలోత్ ప్రేమ్‌కుమార్, నివాళులర్పించారు.




# గిరిపోషణ పథకం అమలుపై సమీక్షా నిర్వహించిన పీవో

భద్రాచలం, ప్రభాతవార్త :

ఐటిడిఏ భద్రాచలం పరిధిలోని అశ్వారావుపేట, దమ్మపేట మండలాలలో పీవీటీజీ ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్ 2021 నవంబర్ నుండి అంగన్‌వాడీ సెంటర్‌లో అమలు అవుతున్న గిరిపోషణ పథకం తీరు తెన్నులపై ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు ఛాంబర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. పోషకాహారం లోపం ఉన్న 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు , గర్భిణీ స్త్రీలకు పాలు ఇచ్చే తల్లులకు కిషోర్ బాలికలకు అంగన్‌వాడీ కేంద్రముల ద్వారా జొన్న రవ్వ, స్వీట్ కిచిడి, పల్లి మరియు నువ్వుల పట్టి, పుట్నాల పట్టీల సరఫరా తీరును, నాణ్యతను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఆహార ఉత్పత్తులను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మరియు నాణ్యతగా తయారు చేయాలని అధికారులు పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను పీవో ఆదేశించారు. స్పెషల్ గిరి పోషణ పథకం ద్వారా ఐటిడిఏ పరిధిలోని తీవ్ర పోషక ఆహారం లోపం ఉన్న పిల్లలను, బాలింతలను అంగన్‌వాడీ సెంటర్లను వారిగా గుర్తించి అట్టి సెంటర్లలో కూడా ఈ పథకం అమలు గాను ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాల్సిందిగా సంబంధిత అధికారులను పీవో ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి (ఐసీడీఎస్), ఏపీవో అగ్రికల్చర్ ఉదయ్‌భాస్కర్, సంబంధిత సీడీపీవోలు పాల్గొన్నారు.



## మైనార్టీ పాఠశాల, కళాశాల నిర్వహణ భేష్

### -రాష్ట్ర గురుకుల సెక్రటరీ షఫీఉల్లా

భద్రాచలం,ప్రభాతవార్త :



తెలంగాణ మైనార్టీ గురుకుల సెక్రటరీ బి.షఫీఉల్లా గురువారం భద్రాచలం పట్టణంలో గల మైనార్టీ పాఠశాల, కళాశాల (బాలుర)లను సందర్శించి పాఠశాల, కళాశాలలోని వసతులను పర్యవేక్షించి అన్ని సక్రమంగా నడుస్తున్నాయని ప్రిన్సిపాల్ రమేష్‌లాల్‌హట్కర్‌ని అభినందించారు. విద్యార్థుల యొక్క క్రమశిక్షణ, చదువుల అభివృద్ధిని చూసి హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల విడుదలైన 10వ తరగతి, ఇంటర్ ఫలితాల పట్ల ఆనందం వ్యక్తం చేసి రానున్న రోజుల్లో మరింత మెరుగైన ఫలితాలను సాధించాల్సిందిగా ప్రోత్సహించారు. జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, ఆర్ఎల్‌సీ అరుణకుమారి, అకాడమిక్ కో.ఆర్డినేటర్ అఫ్రోజ్, ఉపాధ్యాయులు, పాఠశాల, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఎన్నారై ఫౌండేషన్ మరియు తాళ్ళూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో బండారు చంద్రరావు (బీసీఆర్) ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని గోదావరి వరద బాధితులను నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. బండారు చంద్రరావు ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తాళ్ళూరి పంచాక్షరయ్య ట్రస్ట్ సభ్యులు ఎస్కే అజీం, సీఐటీయూ జిల్లా బాధ్యులు ఎం.బీ.నర్సా రెడ్డిలు మాట్లాడుతూ .. 86 తరువాత వచ్చిన అతిపెద్ద గోదావరి ఇదేనని, ఈ సారి వచ్చిన గోదావరి వరదలను అంచనా వేయలేని పరిస్థితి ఏర్పడిందని, అందుకే పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని అన్నారు. ఆపత్కాలంలో ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని తాళ్ళూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్,ఎన్నారై ఫౌండేషన్, బండారు చంద్రరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో వరద బాధితులకు పెద్దఎత్తున సహాయక కార్యక్రమాలు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు సంతోష్‌కుమార్, పట్టణ కమిటీ సభ్యులు బెల్లంకొండ కుసుమ, ఎన్.నాగరాజు, సంద్ర భూపేంద్ర, కుమారస్వామి, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణం ఏఎస్ఆర్ సెక్టార్ పరిధిలో ఆదర్శనగర్ అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సుఖ ప్రసవాలు చేయించుకోవాలని గర్భిణీలకు సూచించారు. సెక్టార్ సూపర్‌వైజర్ సావిత్రి, అంగన్‌వాడీ టీచర్లు హెచ్‌వీ సద్గుణవాణి ఏఎన్ఎం భద్రమ్మ, ఆశవర్కర్లు పాల్గొన్నారు.



## గురుకుల మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన రాష్ట్ర సెక్రటరి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గం పహాడ్ మండలంలోని గర్ల్స్ వన్, సారపాక జూనియర్ కళాశాల, భద్రాచలం బాయ్స్ వన్, జూనియర్ కళాశాలను (టీఎం ఆర్ఎస్) తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కళాశాల రాష్ట్ర సెక్రటరి షఫీ ఉల్లా సందర్శించారు. వారిని ముస్లీం మైనార్టీల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేను అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం గోదావరి నది వరదల వలన ఎంత మేర నష్టం వాటిల్లిందని, ఆరోగ్య సమస్యల వలన ఎవరైనా విద్యార్థులు బాధింపడుతున్నారా .. లాంటి సమస్యలను,వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లీ మైనార్టీల సంక్షేమ సమితి సలహాదారులు ఖాజా, ముస్లీం మైనార్టీ వెల్ఫేర్ అధ్యక్షులు యాకూబ్‌పాషా, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రోటరీ ఆధ్వర్యంలో చేయూత

సారపాక ప్రభాతవార్త :



ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా సారపాక వారి ఆధ్వర్యం లో పరిసర ప్రాంతాల వరద బాధితు లకు రూ.1000ల విలువ గల బియ్యం, వంటసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రో. టి.ఎస్.భాస్కరరావు మాట్లాడుతూ .. తాము చేస్తున్న సేవల గురించి వారి వెనుక ఉన్న దాతల కృషి గురించి కొనియాడారు. ఈ కార్యక్రమానికి దాతగా ఐటీసీ గుత్తేదారులు రో॥ యు.వీ.రావు రూ.2లక్షల విలువ గల బియ్యం, ఇతర సామాగ్రిని దాదాపు 200ల కుటుంబాలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు టి.ఎస్.భాస్కరరావు, కార్యదర్శి డా.విజయ్‌కుమార్, యూనిట్ హెడ్ మొహంతి, హెచ్ఆర్ శ్యాంకిరణ్, హరినారాయణ్, రాజశేఖర్, బసవ్‌ఘోష్, రాంబాబు, డి.వి.ఎం.నాయుడు, చెంగల్‌రావు, మనీష్‌శర్మ, మరదన శ్రీనివాస్, శ్రీధర్, ఛాంద్‌భాషా, రవికిరణ్, ఐటీసీ గుత్తేదారులు యు.వీ.రావు, బసప్ప రమేష్, రోటరాక్టర్స్ ఖాదర్‌వలీ, అరుణ్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

## గంగోలు గ్రామం వద్ద నేలకొరిగిన భారీ వృక్షం

### -రాకపోకలకు తీవ్ర అంతరాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం – చర్ల ప్రధాన రహదారి దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామం వద్ద గురువారం సాయంత్రం వీచిన గాలిదుమారానికి భారీ వృక్షం రహదారికి అడ్డంగా నేలకొరిగింది. దీంతో ఆ ప్రధాన రహదారిపై వెళ్ళే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. సమాచారాన్ని ఆర్ అండ్ బి అధికారులకు స్థానికులు అందించారు. స్థానికుల సహాయంతో భారీ వృక్షాన్ని తొలగిస్తున్నారు.

## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఏకరూప దుస్తులు పంపిణీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల కేంద్రమైన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాల యంలో పిల్లలందరికి ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. స్పెషల్ ఆఫీసర్ మాలోతు సుశీల అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, మండల విద్యాశాఖ అధికారి సమ్మయ్యలు హాజరయ్యారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ శ్రీలత మాట్లాడుతూ .. నేటి సమాజంలో బాలికల విద్య ఎంతో ప్రాముఖ్యమైందని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్య ఒక్కటే ఈ సమాజాన్ని మార్గాల ఏకైక ఆయుధమని అన్నారు. అనంతరం ఏకరూప దుస్తులను పిల్లలందరిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పరమేశ్వరి, అనిత, భవాని, స్వరూప, ఎంఐఎస్ కో.ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యశిబిరం విజయవంతం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో ఉన్న రైతు వేదిక వద్ద గురువారం నిర్వహించిన ఆయుర్వేద వైద్యశిబిరం విజయవంతం అయ్యింది. మహర్షి చరకజయంతి సందర్భంగా ఆర్లగూడెం ఆయుర్వేద వైద్యాధికారి ఈ.ఉషారాణి ఆధ్వర్యంలో ఈ వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ నూపా సుమిత్ర ప్రారంభించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు ఈ వైద్యశిబిరంలో పాల్గొని చికిత్సలు చేయించుకున్నారు. మోకాళ్ళ నొప్పులు, జ్వరం, దగ్గు, ఆయాసం, వాతరోగం, మూత్ర సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించి సుమారు 150 మందికి వైద్యచికిత్సలు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆయుర్వేదం యొక్క ప్రాముఖ్యతను గురించి డా.ఉషారాణి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద సిబ్బంది ఈశ్వరి, రాజు, పలువురు ఆశావర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటింటికి జ్వరాలే

### -మంచాన పట్టిన బత్తినపల్లి గిరిజనులు

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలోని బత్తినపల్లిలో ఇంటికొకరు జ్వరపీడుతులు అయ్యారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్నాయని వైద్యాధికారులు చెప్పటమే తప్ప మారుమూల గ్రామాలకు క్షేత్రస్థాయిలో వైద్యం అందడం లేదని తెలుస్తుంది. వారం రోజులుగా గిరిజనులు మంచాన పడ్డారు. గ్రామంలో సుమారు 15 మందికి పైగా జర్వం, జలుబు వంటి రోగాలతో బాధపడుతున్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉంది. క్లోరినైజేషన్ లేదు.త్రాగునీటి పథకం సక్రమంగా పనిచేయకపోవడంతో ఇక్కడి గిరిజనుల అవస్థలు వర్ణనాతీతం. తక్షణమే వైద్యాధికారులు స్పందించి గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మహిళలకు ఎంతో ప్రీతిపాత్రం శ్రావణమాసం

వైరా, ,ప్రభాతవార్త:

శ్రావణమాసంలో ప్రతి ఇళ్ళు ఆలయాన్ని తలపిస్తుంది. నెల రోజులపాటు ఉదయం, సాయంత్రం భగవన్నామస్మరణతో మారుమ్రోగుతాయి. శ్రావణంలో చేపట్టే ఎలాంటి కార్యానికైనా ఎంతో పవిత్రత ఉంటుంది. శ్రావణమాసం తెలుగు సంవత్సరంలో ఐదవ నెల, ప్రస్తుతం వాడుకలో ఉన్న గ్రెగొరీయన్ క్యాలెండర్ ప్రకారం శ్రావణమాసం జులై, ఆగస్టు నెల్లో వచ్చును. వర్ష ఋతువు మూలంగా విరివిగా వర్షాలు పడతాయి. పంచాంగం ప్రకారం ఈ నెలలో పౌర్ణమి నాడు చంద్రుడు శ్రావణా నక్షత్రంలో సంచరించడం వలన ఈ మాసానికి శ్రావణమాసం అని పేరు వచ్చింది. వర్ష ఋతువు ప్రారంభమవుతుంది. త్రిమూర్తుల్లో స్థితికారుడు దుష్ట శిక్షకుడు, శిక్ష రక్షకుడు అయిన శ్రీ మహావిష్ణువు ధర్మపత్ని అయిన శ్రీమహాలక్ష్మి అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసంగా చెప్పుకుంటారు. వివిధ రకాల పూజలు, వ్రతాలు ఆచరించడం వలన విశేష ఫలితాలు ప్రసాదించే దివ్యమైన మాసంగా పెద్దలు చెబుతారు. శ్రీమహావిష్ణువు జన్మ నక్షత్రం శ్రావణ నక్షత్రం కావవడం. అటువంటి పేరుతో ఏర్పడడిన శ్రావణమాసం మహావిష్ణువు పూజకు ఎంతో అనుకూలమైంది. ఈ మాసంలో చేసే దైవ కార్యాలకు ఎంతో శక్తి ఉంటుందని వేద పురాణాలు చెబుతున్నాయి. గొప్ప పవిత్రమాసం ప్రారంభమైంది. అంతేకాకుండా ఈ నెలలో ఎన్నో



మంచి రోజులు విశిష్ట పండుగలు ఉన్నాయి. శ్రావణమాసం వచ్చిందంటే పిల్లల నుండి పెద్దల వరకు ఆనందించని వారుండరు. నూతన వధూవరులకు, గృహిణులకు, బ్రహ్మచారులకు, గృహస్థులకు, లౌకికానందాన్నే కాక ఆధ్యాత్మికానందాన్ని కూర్చేది శ్రావణం. ఈ మాసంలో గృహాలన్ని పసుపు, కుంకుమలతో, పచ్చని మామిడాకు తోరణాలతో ఏర్పడిన లక్ష్మీశోభతో నిండి ఉజ్వలంగా ప్రకాశిస్తాయి. ఆధ్యాత్మిక దృష్టితో చూసినప్పుడు వర్ష ఋతువు అనగా శ్రావణ, భాద్రప్రద మాసముల కాలం. ఈ సమయంలో వేదాధ్యయన కాలంగా చెప్పబడింది. అసలు శ్రావణమనే ఈ మాస నామమునందే వేదకాలమనే అర్థం ఉంది. శ్రవణమనగా వినుట అని అర్థం. వేదము గ్రంథములే పఠనం చేసేది కాదు. విని నేర్వదగినది. దీనిని వినియోగించేవాడు గురువు. విని నేర్చుకునే వారు శిష్యుడు. ఈ వేదమునకే స్వాధ్యాయ మనేది మరో నామం. వేదాధ్యయనం చేసే వానికి మోహం తొలగి బ్రహ్మ స్వరూపం



అర్థమౌతుందని రామాయణమందు చెప్పబడింది. దీనిని బట్టి శ్రావణమాసం వేదాధ్యయన సమయమని త్రేతాయుగమునందే చెప్పబడినట్లు తెలుస్తుంది. స్త్రీలకు వేద పఠనంతో సమానమైన లలితా సహస్ర నామాది స్తోత్ర పఠనాలు, నోములు, వ్రతాలు, మోహమును తొలగించి సౌభాగ్యము నిచ్చేవి. అందుచేతనే ఈ మాసం రాగానే నూతన వధువులు మంగళగౌరీ వ్రతమును ఐదు సంవత్సరాల పాటు నిర్వర్తిస్తారు. పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మి వ్రతం ఆచరిస్తారు. పూర్ణిమనాడు ఆడపిల్లలందరూ తమ సోదరులకు రాఖీలు కట్టి వారితో సోదర ప్రేమను పంచుకుంటూ ఈ ఆనందానికి సంకేతంగా వారి నుండి బహుమతులను పొంది హృదయానందాన్ని పొందుతారు. గృహిణి గృహముచ్యతే అని చెప్పనందున ఏ ఇంట్లో గృహిణులు ఆనందంగా ఉంటారో ఆ గృహంలోని వారందరూ ఆనందంగానే ఉంటారు. శ్రావణం ఈ విధంగా సంతోషాన్ని కలిగించేదవుతుంది. ఈ మాసంలోనే బహుళ అష్టమినాడు శ్రీకృష్ణ భగవానుడు జన్మించిన రోజు. కృష్ణాష్టమి రవతాచరణం ఒక ముఖ్యమైన విషయంగా పరిగణించాలి. శ్రావణ పూర్ణిమ రోజు బ్రహ్మచారులు గాని, గృహస్థులు గాని శ్రౌత సానమర్త నిత్య కర్మానుష్టాన సిద్ధికి నూతన యజ్ఞోపవీత(జంధ్యం) ధారణ అనేది అనాది ఆచారంగా వస్తుంది. రైతులకు తమ వ్యవసాయ సాగుకు కావాల్సిన వర్షాలు విస్తారంగా కురిసి వాతావరణంలో మార్పు చెందడం వలన వ్యవసాయ సాగు కార్యములు నిర్విఘ్నంగా సాగవలెనని, తమ మనోరధాలు నెరవేరబోతున్నాయని ఆనందిస్తారు. ఈ విధంగా శ్రావణ మాసం అందరికీ ఆనందాన్నిస్తుంది.

**శ్రావణమాసం లక్ష్మీ ప్రదమైన మాసం**

శ్రావణమాసం స్థితికారుడు అయిన శ్రీమహావిష్ణువుకు ఆయన దేవేరి అయిన శ్రీమహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైంది ఈ శ్రావణమాసం. అనేక రకములైన వ్రతములు, నోములు, పూజలు ఆచరించడం వలన విశేష ఫలితాలను, సకల సౌభాగ్యాలను ప్రసాదించే దివ్యమైన మాసమే శ్రావణమాసం. చాంద్ర మానం ప్రకారం తెలుగు మాసాల్లో చైత్రం, శ్రావణమాసం ఐదవ మాసం. పూర్ణిమనాడు చంద్రుడు శ్రవణ నక్షత్రంలో ఉంటాడు. కనుక దీనికి శ్రావణమాసం అని పేరు. శ్రీమహావిష్ణువు జన్మ నక్షత్రం అయిన శ్రావణ నక్షత్రం పేరుతో ఏర్పడిన శ్రావణ మాసంలో శ్రీమహావిష్ణువుకు చేసే పూజలు అనంత పుణ్యములను ఇస్తాయి.

**మంగళగౌరీ వ్రతం:**

శ్రావణమాసం మందు ఆచరించాల్సిన వ్రతముల్లో మొదటిది ఈ మంగళగౌరీ వ్రతం. ఈ



నెలలో వచ్చే నాలుగు మంగళవారాలు మంగళగౌరీని పూజించాలి. పార్వతి దేవికి మరొక పేరు (గౌరీ) మంగళగౌరీ. సాధారాణంగా కొత్తగా పెళ్లయిన ముత్తైదువులు ఈ వ్రతానినసన చేస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వలన మహిళలకు సౌభాగ్యకరమైన ఐదవ తనం కలకాలం నిలుస్తుందని ప్రతీతి. ఈ వ్రతాన్ని గురించి స్వయంగా శ్రీకృష్ణుడు ద్రౌపదికి వివరించినట్లు పురాణాలు పేర్కొన్నాయి.

**వరలక్ష్మీ వ్రతం:**

శ్రావణమాసంలో మహిళలకు అతి ముఖ్యమైన ప్రధానమైన వ్రతం శ్రీవరలక్ష్మీ వ్రతం. దీనిని పూర్ణిమ ముందు వచ్చే శుక్రవారం ఆచరించవలెను. ఈ రోజున వరలక్ష్మి దేవతను పూజిసేనత అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు. ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం.

## ఆదివాసీ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించి ఆ రోజు సెలవుదినంగా ప్రకటించాలని ఏఎస్పీ, ఏవీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం లక్ష్మీనగరం గ్రామంలో ఆ సంఘ సమావేశం రేసు రాంబాబు అధ్యక్షతన జరిగింది. సంఘండివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర మాట్లాడుతూ .. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలోనే ప్రతి ఆదివాసీ గూడెంలో ఆకుపచ్చ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం ఆగష్టు 9న ఆదివాసీ దినోత్సవాన్ని ఆదివాసీలంతా ఏకమై ఒక పెద్ద పండుగలా నిర్వహిం చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో రేసు వీరాస్వామి, గుండి వెంకటేష్, కొర్సా చంద్రయ్య, కే.రామా రావు, అలివేలు, రాజమ్మ, అక్కమ్మ, పాల్గొన్నారు.

## మూడు రోజులుగా విద్యుత్ లేక ఇబ్బందులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీ గ్రామంలో సర్వే నెంబర్ 77లో గత మూడు రోజులుగా విద్యుత్ సరఫరా లేక ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురవుతుందని విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని బిఎస్పీ మండల ఇంచార్జ్ కంచెర్ల సింహాద్రి ఆరోపించారు. శ్రీనగర్ కాలనీలో సర్వేసు నెంబర్ 77 మీటర్‌కు విద్యుత్ సరఫరా అవ్వడం లేదని, గత మూడు రోజుల క్రితం దుమ్ముగూడెం సబ్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చినా సిబ్బంది పట్టించుకోకపోవడం బాధాకరమని, మూడు రోజులుగా చిమ్మచీకట్లో ఆ కుటుంబం గడుపుతూ మానసిక ఒత్తిడికి గురవుతుందని, చుట్టు పక్కల విషసర్పాలు తిరుగుతుండడంతో భయాందోళనకు గురవుతున్నారని ఆయన వాపోయారు. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి విద్యుత్ సరఫరాను పునఃరుద్దరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## జాతీయ జెండాను అవమానపరిచిన ఎమ్మెల్యే రేగాపై చర్యలు తీసుకోవాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశంలో ఘనంగా నిర్వహించుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆజాదిక అమృత మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టి జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు జాతీయ జెండాను అవమాన పరిచారని, జాతీయ జెండా మధ్యలో తెలుపురంగు బదులుగా టిఆర్ఎస్ పార్టీ రంగు అయిన గులాబీ రంగును చేర్చి అవమాన పరిచారని తక్షణమే అతనిపై చర్యలు తీసుకోవాలని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు డిమాండ్ చేశారు. రేగుబల్లి గ్రామంలో ఆ సంఘ అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజేపీ అధికారం చేపట్టడం ఖాయమని, భద్రాచలం నియోజకవర్గం కూడా బిజేపీ కైవసం చేసుకుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు మోహన్‌రావు, రమేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

ఎర్రుపాలెం,ఆగస్టు 4, ప్రభాతవార్త :



మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ, డీసీసీ ఆదేశాల మేరకు ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. రాజగోపాలరెడినడకి రాజకీయ బిక్ష పెట్టింది.... కాంగ్రెస్ పార్టీ అని, నీలాంటి వెన్నుపోటు పోడిచేనాయకులు కాంగ్రెస్ పార్టీకి అవసరం లేదని, కాంట్రాక్ట్‌లు కోసం పార్టీ మారే వ్యక్తిత్వం మీదని, ఖబడ్దార్ రాజగోపాల్‌రెడ్డి త్వరలో జరగబోయే మునుగోడు కాగ్రెస్ పార్టీ గెలుపు ఎవ్వరు అపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అద్యక్షుడు దేవరకొండ శ్రీనివాసరావు, నంద్రు జనార్ధన్‌రావు, గుడేటి బాబురావు, గుడేటి నాగేశ్వరరావు,దేవరకొండ అనిల్‌కుమార్, దేవరకొండ రాజీవ్‌గాంధీ, దేవరకొండ ప్రసాద్, దేవరకొండ ప్రేమ్,అద్దంకి బాలరాజు, వేముల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సూపర్‌వైజర్ రమణవల్లికి సత్కారం

ఎర్రుపాలెం,ఆగస్టు 4, ప్రభాతవార్త :



బనిగండ్లపాడు పీహెచ్‌సి జమలాపురం సెక్టార్ హెల్త్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వరిస్తూ 317జీవోలో ఇటీవల జగిత్యాల జిల్లా అంబర్పేట న్యూ పీహెచ్‌సి హెల్త్ సూపర్‌వైజర్‌గా బదిలి అయ్యారు. గురువారం సూపర్‌వైజర్ రమణ వల్లినిమండలవైద్యాధికారి జిరాజు, జమలాపురం సెక్టార్ పరిధిలోనఇ ఎర్రుపాలెం సబ్ సెంటర్‌లో హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు.

## శ్రీనివాసరావు సతీమణి యోగక్షేమాలు తెలుసుకున్న లింగాల

ఎర్రుపాలెం,ఆగస్టు 4, ప్రభాతవార్త :



మాజీ జడ్పీటీసీ అంకసాల శ్రీనివాసరావు సతీమణి అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు గురువారం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంట మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావారామకృష్ణ, జమలాపురంసర్పంచ్ మల్సూరి స్వప్న,సొసైటీ చైర్మన్ ముల్కూరు శ్రీనివాసరావు, ఎంపీటీసీ మల్సూర్ శైలజ,ఎర్రుపాలెం మండల పార్టీ అద్యక్షులు పంబి సాంబశివరావు, మండల పార్టీ ముఖ్య నాయకులు దేవరకొండ రవి, ఎస్సీ సెల్ ఇనపనూరి భాస్కర్, పులి నాగయ్య, సగ్గుర్తి వెంకటరత్నం, తోటపల్లి బాలరాజు, పాల్గొన్నారు.

## సేవా దృక్పదం చాలా గొప్పది: ఎంపీపీ

చింతకాని,ఆగస్టు 4, ప్రభాతవార్త :

సేవా దృక్పదం చాలా గొప్పదని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య గురువారం తెలిపారు. తిరుమలాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో



పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీచేశారు. పేద విద్యార్థులకు అవసరమైన బ్యాగులు, నోట్‌బుక్స్ అందించడం అనేది వరం లాంటిదని కొనియాడారు. ఖమ్మం పాస్టర్ బండ్ల ప్రకాశంను వారి కుటుంబ సభ్యులను, చాపల మడుగు సైదులు కుటుంబ సభ్యులను అభినందించారు. దాత ప్రకాశం మాట్లాడుతూ సేవ చేయాలనే తపనతో మండలంలో ఇప్పటికే 2,3 పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన వాటిని గుర్తించి అందిస్తామన్నారు.. దాతలకు ప్రధానోపా ద్యాయులు అంబటి శాంతయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమ్ము విజయమ్మ, విద్యా కమిటీ చైర్మన్ రమేష్, వైస్ చైరనమన్ అనిత, సీఆర్పీ పద్మజ, గ్రామ కార్యదర్శి చాపల మడుగు సైదులు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు బండి భూషి, బండియాకోబు, ప్రసాద్, రామకృష్ణ, సురేస్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ సీతారత్నం, తదితరులు పాల్గొన్నారు.




## పీవీకే5 గని సమస్యలపై చర్చించిన టీబీజీకేఎస్

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 4:



మాట్లాడుతున్న టీబీజీకేఎస్ నాయకులు

పెండింగ్‌లో ఉన్న పీవీకే5 గని సమస్యలపై టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, పిట్ సెక్రటరీ చిలక రాజయ్యలు గని ఏజెంట్ రవీందర్‌తో గురువారం సమీక్షించారు. గనిలో మ్యాన్‌రైడింగ్‌ను త్వరగా ఏర్పాటు చేయాలని, కార్మికుల బైక్ షెడ్‌ను త్వరగా నిర్మించాలని, మిడ్ సెట్‌లో తీసిన గేట్‌ను పునరుద్ధరించి కేజీని ఆపాలని, ఉదయం షిఫ్టులో 8.30 గంటల నుంచి 9 గంటల వరకు కేజీని ఆపేస్తున్నారని, ఆ పద్ధతిని నిలుపుదల చేసి పాత పద్ధతిన కేజీని నడపాలన్నారు. ఈ సమావేశంలో పిట్ సెక్రటరీలు చిలక రాజయ్య, ఉపేందర్, సాల్మన్ రాజు, సకినాల సమ్మయ్యలు పాల్గొన్నారు.

## సీసీ డ్రైన్ పనులను ప్రారంభించిన ఎంపీపీ

చుంచుపల్లి, ఆగస్టు 4 - ప్రభాతవార్త:



పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ శాంతి

మండలంలోని బాబూక్యాంప్ పంచాయతీలో ఎంపీపీ నిధుల నుంచి సీసీ డ్రైన్ పనులను గురువారం ఎంపీపీ బాదావత్ శాంతి ప్రారంభించారు. కొబ్బరికాయ కొట్టి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని చెప్పారు. సర్పంచ్ గుగులోత్ బాబురావు, ఎంపీడీవో రమేష్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, సెక్రటరీ విజయ్, లలిత, టీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ గోనె గోపీకృష్ణ, శివ, మున్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం

జూలూరుపాడు, ఆగసుష్ట 4 - ప్రభాతవార్త:

మండలంలోని వెంగన్నపాలెం పంచాయతీ కార్యాలయంలో గురువారం పంచాయతీ సర్పంచ్ గలిగె సావిత్రి అధ్యక్షతన పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ దేవరకొండ కిరణ్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినట్లు ఎంపీవో దండేల రామారావు పేర్కొన్నారు. గత మూడు రోజుల క్రితం 9 మంది వార్డు సభ్యులతో ఉప సర్పంచ్‌ని తొలగించాలంటూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. దీంతో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గం సమావేశం నిర్వహజంచారు. ఈ సమావేశానికి పదిమంది వార్డు సభ్యులు ఉండగా 8 మంది హాజరయ్యారు.



సమావేశంలో పాల్గొన్న పాలకవర్గం

# వైభవంగా గుడిపాడులో మోక్ష వెంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన

**- పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జెడ్పీ చైర్మన్ కోరం**

పాల్వంచ, ఆగస్టు 4 - ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని గుడిపాడులో ఉన్న మోక్ష వెంకటేశ్వరస్వామి ఆలయం పునర్నిర్మాణంలోభాగంగా నూతన దేవాలయానికి గురువారం శంకుస్థాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు - పద్మావతి దంపతులు, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్యలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ నల్లా సురేష్‌ెడ్డి ఆలయ నిర్మాణానికి రూ.కోటి ప్రకటించి నిర్మాణ పూజల్లో సతీసమేతంగా పాల్గొన్నారు. ఆలయ పూజారులు గూడపర్తి సంపత్‌కుమార్ ఆచార్యులు, తోలేటి నగేష్‌శర్మ ఆధ్వర్యంలో శిలాన్యాసం, ఇష్టికా న్యాసం, విశ్వక్సేన పూజ, వాసుదేవ పుణ్యాహవచనం, వాస్తుపూజ, వాస్తు హోమాలు, శిలాన్యాసం, ప్రదమేష్టికాన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఆలయ ఈవో సులోచన, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, తహసీల్దార్ రంగాప్రసాద్, పాల్వంచ పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, కొత్వాల సత్యనారాయణ, మల్లెల శ్రీరాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

## దళితబంధు యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలి

**- ఆలయానికి సీసీ రోడ్డు ఇస్తా**

**- ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు**

ములకలపల్లి, ఆగస్టు 4 - ప్రభాతవార్త:

దళితబంధు యూనిట్లను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని జగన్నాథపురం గ్రామంలో టెంట్‌హౌస్‌ను, మూకమామిడి గ్రామంలో టెంట్‌హౌస్‌ను, ములకలపల్లిలో కాంక్రీట్ మిల్లర్లు, ట్రాక్టర్, మినీ సూపర్‌మార్కెట్‌లను రిబ్బన్‌కట్ చేసి గురువారం ఆయన ప్రారంభించారు. మూకమామిడి సమ్మక్క సారక్క ఆలయాన్ని సందర్శించి భక్తులకు ఇబ్బంది కలుగుతున్న విషయం స్థానికుల ద్వారా తెలుసుకొని సీసీ రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ములకలపల్లిలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్ల నాగమణి, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, మోరంపుడి అప్పారావు, నగల్ల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ మొహర్ మని, సునీత, సేనగపాటి అంజి, సర్పంచ్‌లు భద్రం, గడ్డం భవాని, శ్రీను, బైటి రాజేష్, వాడే నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.





సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే

## అభివృద్ధి పథంలో వైరా నియోజకవర్గం

జూలూరుపాడు, ఆగసుష్ట 4 - ప్రభాతవార్త:



సీఎం కేసీఆర్ ఆశీస్సులతో పాటు ఎమ్మెల్యే రాములు నాయక్ కృషితో వైరా నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని టీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు దొండపాటి శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత అనేక సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని మారుమూల పల్లెల్లో సైతం సిమెంట్ రహదారులు, కార్యాలయాలు నిర్మించి నియోజకవర్గంలో మట్టి రోడ్డు లేకుండా ఉండాలనే తపనతో నిధులు తెస్తున్న ఎమ్మెల్యే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అనానరు. మూడోసారి ముచ్చటగా టీఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని నియోజకవర్గంలో రాములు నాయక్ భారీ మెజార్టీతో గెలుపొందుతారని, ఇందుకు ఆయన చేసిన అభివృద్ధి పనులే గెలుపునకు దోహదపడతాయన్నారు.

## దోమల మందు పిచికారి చేయించాలని వినతి

పాల్వంచ, ఆగస్టు 4 - ప్రభాతవార్త:

పాల్వంచలోని అన్ని ప్రాంతాల్లో దోమల మందు కొట్టించాలని, పందులు, కుక్కల కోతుల బెడద నుంచి పాల్వంచ ప్రజలను రక్షించాలని బీజేపీ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ మేనేజర్ ప్రసాద్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. బీజేపీ అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, మాలోత్ ప్రశాంత్ నాయక్, మాదారపు లక్ష్మణ్, బత్తుల వెంకటేశ్వర్లు, తిరుమలకొండ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలోనోట్‌పుస్తకాలు పంపిణీ

ములకలపల్లి, ఆగస్టు 4 - ప్రభాతవార్త:




వసుధ ఫౌండేషన్ ఆధ్వర(్యంలో మండలంలోని చాపరాలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు అందించారు. ఎంఈవో శ్రీరాంమూర్తి పాల్గొని విద్యార్థులకు వీటిని అందించారు. వసుధ ఫౌండేషన్ హైదరాబాద్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు ఆర్థిక సహకారంతో భద్రాచలం కన్వీనర్ వెగేష్న శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో ఈ నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్, బిస్కెట్లను చాపరాలపల్లి, మామిళ్లగూడెం, రామచంద్రాపురంపాఠశాలలకు వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రమేష్‌రాథోడ్, చైర్మన్ కృష్ణ, సరోజ, రాధాభాయ్, సడియం రవి, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

# పంద్రాగస్టు సెంట్రల్ వేడుకల నిర్వహణపై సమీక్ష

కొత్తగూడెం, ఆగస్టు 4:

సింగరేణి సంస్థలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ సెంట్రల్ వేడుకల నిర్వహణపై వివిధ శాఖల అధిపతులతో జీఎం (పర్సనల్)లు సమీక్షించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు (డైమండ్ జూబ్లీ) కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిపేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని జీఎంలు ఆనందరావు, బసవయ్యలు చెప్పారు. ప్రధానమంత్రి, సీఎం కేసీఆర్, సంస్థ సీఎండీ శ్రీధర్‌ల ఆదేశాల మేరకు ప్రతీ ఉద్యోగికి జాతీయ జెండా తమ ఇంటిపై ఎగురవేయాలని, అందుకు తగిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అదే విధంగా కార్పోరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించతలపెట్టిన వేడుకల నిర్వహణ, ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు వివేక్‌బాబు, శ్రీనివాసరావు, రాజీవ్‌కుమార్, నాగరాజు, రాజశేఖర్, వేణుమాదవ్‌లు పాల్గొన్నారు.

# వేపనూనె పిచికారితో చీడపీడలను అరికట్టవచ్చు: ఏడీఏ

జూలూరుపాడు, ఆగస్టు 4 - ప్రభాతవార్త: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పత్తి పంటను ఆశించే తెగుళ్ల నుంచి రైతులు కాపాడుకునేందుకు వేపనూనె పిచికారి చేయాలని ఏడీఏ కరుణశ్రీ అన్నారు. మండల పరిధిలోని మాచినేనిపేట రెవెన్యూ పరిధిలో రైతులు సాగు చేస్తున్న పంటలను గురువారం రైతులతో కలిసి పరిశీలించారు. రైతులు సేంద్రీయ ఎరువులపై దృష్టి సారించాలన్నారు. వరిసాగుకు ముందు పచ్చిరొట్ట విత్తనాలను వేసి పెరిగిన తర్వాత కలియదున్నడం ద్వారా పొలం సారవంతం కావడంతో పాటు వరి ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి గోపీకృష్ణ, రైతులు పాల్గొన్నారు.






## మైనార్టీ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయండి

### - మైనార్టీ గురుకులాల కార్యదర్శికి వినతి

కొత్తగూడెం, ఆగస్టు 4 - ప్రభాతవార్త:



వినతి పత్రం ఇస్తున్న మైనార్టీ జిల్లా నాయకులు

జిల్లాలో మైనార్టీ గురుకుల డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా కోరారు. ఈ మేరకు తెలంగాణ మైనార్టీ గురుకులాల సంస్థ కార్యదర్శి షఫీ ఉల్లాను కలిసి వినతి పత్రాన్ని అందించారు. గురుకులాల పర్యటనలో భాగంగా గురువారం నాడు జిల్లాకు వచ్చిన ఆయనను కలిసి మాట్లాడారు. అనంతరం సన్మానించారు. జిల్లాలో మైనార్టీ గురుకుల పాఠశాలల్లో కళాశాలల్లో పలు సంస్కరణలు చేపట్టాలని కోరారు. అందులో భాగంగా ఇంటర్ విద్యార్థుల కోసం జేఈఈ మెయిన్స్, నీట్ లాంటి ప్రవేశ పరీక్షలకు శిక్షణను అందించడంతో పాటు ఐఐటీ ఫౌండేషన్ కోర్సులను ప్రవేశపెట్టాలని, అద్దె భవనాల్లో నడుస్తున్న మైనార్టీ గురుకులాలను పక్కా భవనాలు నిర్మించేలా తగు చర్యలుచేపట్టాలని కోరారు.

## ఎస్సీవర్గీకరణ సాధనకై ఛలోఢిల్లీ

కొత్తగూడెం, ఆగస్టు 4 - ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణ సాధనకై ఈ నెల 8,9,10 తేదీల్లో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టమని, విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు అన్నారు. హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్‌లో సమీకరణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఉంటుందని, అందరూ కలిసి రావాలని కోరారు. మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలక సంతోష్‌రెడ్డి, దేవరకొండ నరేష్, ఒడెల శంకర్, చంద్రు, నవీన్, రవిలు పాల్గొన్నారు.

## చెస్ పోటీల్లో డీఏవీ విద్యార్థి ప్రతిభ

పాల్వంచ, ఆగస్టు 4 - ప్రభాతవార్త: పాల్వంచలోని డీఏవీ పాఠశాల పూర్వ విద్యార్థికి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అంతర్జాతీయ చెస్‌ఫిడో రేటింగ్‌లో డీఏవీ పాఠశాలకు చెందిన గొడిశాల సాయిభానుప్రకాష్ అంతర్జాతీయ రేటింగ్‌ను సాధించారు. చెన్నైలో జరిగిన ఎంతన్స్ గ్రాండ్ మాస్టర్ చెస్ టోర్నమెంట్‌లో మెరుగైన ఆట తీరును ప్రదర్శించారు. అంతర్జాతీయ స్థాయిలో గొడిశాల సాయిభానుప్రకాష్ 1199 ఫిడో రేటింగ్‌ను సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డీఏవీ చెస్ కోచింగ్ డైరెక్టర్ అన్వర్ క్రీడాకారులను అభినందించారు.



## నేడు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

కొత్తగూడెం, ఆగస్టు 4 - ప్రభాతవార్త:



మాట్లాడుతున్న ఎడవల్లి కృష్ణ

కేంద్ర ప్రభుత్వం నిత్యావసర సరుకులు, ఇతరేతరలపై జీఎస్‌టీ రద్దు చేయాలని నిరసనగా శుక్రవారం ధర్నా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ అన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు బస్టాండ్ సమీపంలోని ధర్నాచౌక్‌లో ఈ కార్యక్రమం ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని, కేంద్రం వైఖరిని తిప్పికొట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, సకినాల వెంకటేశ్వరరావు, బీసీ సెల్ పట్టణ నాయకులు పల్లపు వెంకటేశ్వర్లు, కల్లేపల్లి రాజు, కొప్పుల రమేష్, నరేష్, లక్ష్మణ్, భట్టు గణేష్, శ్రీను, కోడి పవన్, కల్యాణ్‌లు పాల్గొన్నారు.

## పోతపాలు వద్దు... తల్లిపాలే ముద్దు...

కొత్తగూడెం, ఆగస్టు 4 - ప్రభాతవార్త: పిల్లలకు పోతపాలు పట్టించవద్దని... తల్లిపాలే ముద్దని కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రెండేళ్ల వరకు పిల్లలకు తల్లిపాలు తాగించాలని చెప్పారు. తల్లిపాలే పిల్లలకు మొదటిటీకాగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ శ్రీదేవి, రాజకుమారి, ఏఎన్ఎం సావిత్రి, ఆశాలు, గర్భిణీలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## చేకూరి కాశయ్య విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

కొత్తగూడెం, ఆగస్టు 4 - ప్రభాతవార్త:



స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని పోస్టాఫీస్ సెంటర్‌లో దివంగత మాజీ ఎమ్మెల్యే చేకూరి కాశయ్య విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు గురువారం స్థలాన్ని పరిశీలించారు. పట్టణంలోని ప్రధాన కూడలి అయిన పోస్టాఫీస్ సెంటర్‌లో విగ్రహ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రజాక్, బిక్కసాని నాగేశ్వరరావు, కృష్ణమోహన్, గిరీశం తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో సుదర్శన హోమం

పాల్వంచ, ఆగస్టు 4 - ప్రభాతవార్త: పాల్వంచలోని నవభారత్ నవనగర్‌లో ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం సుదర్శన భగవానుని జన్మ నక్షత్రం సందర్భంగా ప్రత్యేక హోమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ హోమం మధ్యాహ్నం వరకు జరిగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వై.శ్రీనివాసమూర్తి, జ్ఞానమారుతి ప్రసాద్, సురేష్, చంద్రరావు, గౌరీశంకర్, నవభారత్ యాజమాన్య ప్రతినిధులు శేషాచార్యులు, వెంకటాచార్యులు, మురళీకృష్ణమాచార్యులు పాల్గొన్నారు.



హోమ పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## పట్టణంలో జాతీయ జెండాలతో ఘనంగా మోటార్ ర్యాలీ నిర్వహించాలి

కొత్తగూడెం, ఆగస్టు 4 - ప్రభాతవార్త: ఆజాదికా అమృత్ మహోత్సవ్‌ను పురస్కరించుకొని ఈ నెల 14వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఆజాదికా అమృత్ మహోత్సవ్‌ను పురస్కరించుకొని కొత్తగూడెం పట్టణంలో జాతీయ జెండాలతో ఘనంగా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించాలని బీఎంఎస్ జేబీసీసీఐ మెంబర్ మాధవ్‌నాయక్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హెడ్డాఫీస్ ఎదురుగా ఉన్న బీఎంఎస్ భవన్ నుంచి ప్రారంభం అవుతుందని, అక్కడి నుంచి ఎండీ టైప్ క్వార్టర్స్, ప్రధాన ఆస్పత్రి మీదుగా ఎంవీ టైప్ క్వార్టర్స్, రామవరం, 14 నంబర్, బర్మాక్యాంప్ నుంచి బాబూక్యాంప్ రామాలయం మీదుగా జీవీమాల్ నుంచి పోస్టాఫీస్



మాట్లాడుతున్న బీఎంఎస్ నాయకులు

సూపర్‌బజార్, రైల్వే స్టేషన్ నుంచి పెద్ద బజార్, గణేష్ టెంపుల్ మీదుగా లక్ష్మీదేవిపల్లి, బస్టాండ్, రైటర్‌బస్తీ, ఎంబీ టైప్ క్వార్టర్స్, ఎల్‌ఐసీ కార్యాలయం, కేసీవోఏ క్లబ్‌కు సాయంత్రం 5 గంటలకు చేరుకోవాలని చెప్పారు. అనంతరం కేసీవోఏ క్లబ్‌లో సభ ఉంటుందని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఎంఎస్ నాయకులు ప్రభాకర్‌రావు, నరేంద్రబాబు, సంగం చందర్, జీవీ కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, ఊట్ల గణేష్, టీఎస్ పవన్‌కుమార్, రాంసింగ్, బాలకృష్ణ, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళా విజయవంతం



**భద్రాచలం, ప్రభాతవార్త :**
సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) భద్రాచలం ఆధ్వర్యంలో నిరుద్యోగ గిరిజన యువతకు స్థానిక గిరిజన భవనం నందు మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ద్వారా మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్‌మేళాలలో 22 కంపెనీలు పాల్గొని 10వ తరగతి నుండి బి.టెక్ వరకు చదువుకున్న యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈ ఉద్యోగ మేళాలో ముఖ్య అతిథిగా ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్ మాట్లాడుతూ .. నిరుద్యోగ గిరిజన యువత ఐటిడిఏ ద్వారా నిర్వహించే జాబ్‌మేళాలో పాల్గొని ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొంది ఆర్థికంగా స్థిరపడాలని నిరుద్యోగ యువతకు సూచించారు. జేడీఎం హరికృష్ణ మాట్లాడుతూ .. ప్రైవేటు రంగంలో గల వివిధ రకాల ఉద్యోగాలు మరియు కంపెనీల గురించి వివరించారు. ఈ ఉద్యోగ మేళాలలో 817 మంది హాజరుకాగా 390 మంది వివిధ కంపెనీలకు సెలక్ట్ అయ్యారు. ఈ ఉద్యోగ మేళాలలో జేడీఎం హరికృష్ణ, మ్యాజిక్ బస్ మేనేజర్ శేఖర్, వైటీసీ మేనేజర్లు నాగేందర్, మాధవ్, హరిత మరియు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు వికాస తరంగిణి చేయూత

**చర్ల, ప్రభాతవార్త ::**



త్రిదండి చిన్న జీయర్‌స్వామి ఆశీస్సులతో వరద బాధితులకు వికాస తరంగిణి చేయూతగా నిలిచింది. చర్ల మండలం కొత్తపల్లి, గొంపల్లి, లింగాపురం గ్రామంలోని 115 వరద బాధిత కుటుంబాలకు రూ.1600 విలువ చేసే వంట పాత్రాలను జీయర్‌మఠం అధ్యక్షులు గట్టు వెంకటాచార్యులు, రంగారెడ్డి, వసంతరావు, తిరు వెంగళాచార్యులు, అశోక్ చేతులమీదుగా పంపిణీ చేశారు. సర్పంచ్ రాధ, వికాస తరంగిణి సభ్యులు గుంజి పురుషోత్తం, మల్లికార్జున్, బందారు రామకృష్ణ, పాల్గొన్నారు.

# వరద సహాయం అందించిన కేసిఆర్‌కు ధన్యవాదాలు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
ఇటీవల గోదావరి వరదల్లో నిరాశ్రయులైన పలు గ్రామాల కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించినట్లుగా రూ.10వేలు నగదు బాధిత కుటుంబాలకు జమ అయ్యాయని వరద బాధితులకు మాట ఇచ్చిన ప్రకారం బాధిత కుటుంబాలకు నగదు జమ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్, జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం లక్ష్మీనగరం గ్రామంలోని ఆ పార్టీ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు అన్నెం సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ .. ఇటీవల వచ్చిన వరదల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఏటూరునాగారం నుండి భద్రాచలం వరకు పర్యటించి వరద బాధితుల సహాయక శిబిరాల వద్దకు వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సహాయక చర్యలు గురించి తెలుసుకుని వరద బాధిత కుటుంబాలకు తక్షణ సహాయంగా రూ.10వేలు బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని మాట ఇచ్చారని, అందుకు అనుగుణంగా మాటను నిలబెట్టుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావుకు కూడా మండల టిఆర్ఎస్ పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మీ, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఆ ఆ పార్టీ నాయకులు కణితి రాముడు, ఎం.డి.జానిపాషా, తునికి కామేష్, దామెర్ల శ్రీనివాసరావు, మడకం రామారావు, సోడి తిరుపతిరావు, సర్పంచ్‌లు సోడి జ్యోతి, తెల్లం రామకృష్ణ, సుమిత్ర, జుంజురి లక్ష్మి, మోతుకూరి శ్రీకాంత్, గంగరాజు, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే
## ప్రసవాలు చేయించుకోవాలి

**-డిస్ట్రిక్ వెల్ఫేర్ అధికారి వరలక్ష్మి**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం సెక్టారు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పలువురు తల్లులు, గర్భిణీలతో సమావేశమై మాట్లాడారు. పుట్టిన బిడ్డకు గంటలోపు మురిపాలు తాపించాలని, బిడ్డకు ఆరు నెలలు వచ్చే వరకు తల్లిపాలు త్రాగించడం వలన బిడ్డకు కావాల్సిన పోషక విలువలు లభిస్తాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఐసీడీఎస్ సీడీపీవో నవ్యశ్రీ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ధనలక్ష్మి, పలువురు అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వోకు సన్మానం



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం పీహెచ్‌సీలో వైద్యాధికారిగా పనిచేస్తూ భద్రాచలం డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో బాధ్యతలు చేపట్టిన డా.బాలాజీనాయక్‌ను దుమ్ముగూడెం టిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం సన్మానించారు. దుమ్ముగూడెం పీహెచ్‌సీలో టిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, అధికార ప్రతినిధి ఎం.డి.జానిపాషా, సోషల్‌మీడియా కార్యదర్శి తోట రమేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దికూరి సంకీర్తి, యువజన యూత్ కమిటీ అధ్యక్షుడు లంక శివ, ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంతమైన దుమ్ముగూడెం మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి కరోనా సమయంలో డా. బాలాజీనాయక్ ఎనలేని సేవలు చేశారని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికను, గడియారాన్ని డాక్టర్‌కు అందించారు. ఈకార్య క్రమంలో మద్దుకూరి వేణు, కొవ్వుల సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## బాధితిలకు ఇంకా అందని రూ.10వేలు

**-ఆందోళనలో బాధిత కుటుంబాలు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
ఇటీవల గోదావరి వరదకు ముంపుకు గురైన పలు గ్రామాల్లోని కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విదంగా మంగళవారం రాత్రి నుండి రూ.10వేలు వారికి ఖాతాలో జమ అవుతున్నాయి. జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపిన విధంగా గోదావరి పరివాహక ప్రాంతాలలో రూ.16,044 ఇండ్లు నీటమునిగాయని వాటిలో 13,000 ఇండ్ల వరకు ప్రభుత్వం ప్రకటించిన సొమ్ము వారి ఖాతాలో జమ చేశామని ప్రకటించారు. మిగతా 3044 మంది కుటుంబాలకు గురువారం జమ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇదిలా ఉండగా దుమ్ముగూడెం గ్రామంలో వరద నీటిలో మునిగిన మూడు కుటుంబాలకు ప్రభుత్వ సహాయం రూ.10వేలు బ్యాంకు ఖాతాలో జమ కాక పోవడంతో బాధిత కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. దుమ్ముగూడెం గ్రామంలో చాలా మందికి రూ.10వేలు చొప్పున జమ అవ్వగా తమకు ఏ కారణం చేత నిలిచిపోయాయో అని వారు వాపోతున్నారు. ప్రభుత్వ అధికారులు గుర్తించి నగదు జమ కానీ కుటుంబాలైన ఎస్కే హుస్సేన్‌అహ్మద్, బైరెడ్డి సాయిబాబు, కనకరాజు అనే మూడు కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



## బీసీలకు తీరని అన్యాయం

**సారపాక ప్రభాతవార్త :**



బూర్గంపహాడ్ మండలం సారపాకలోని బీసీ సంఘం సమావేశం ఆ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో సగభాగం ఉన్న బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని, 2018 సంవత్సరం నుండి ఇప్పటి వరకు కూడా బీసీ కార్పొరేషన్ నిధులు మంజూరు చేయలకపోయిందని, బీసీలపై సవతి తల్లి ప్రేమ వీడి తక్షణమే బీసీ రుణాలు మంజూరు చేయాలని భద్రాద్రి బీసీ సంఘం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మహంకాళి రామారావు, బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు దాసరి సాంబ, బూర్గంపహాడ్ మండల విద్యార్థి సంఘం అధ్యక్షుడు జమ్మి సాయిరాం, అశ్వాపురం మండల విద్యార్థి సంఘం అధ్యక్షులు సందీప్, బీసీ నాయకులు పోతుగంటి రాంప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏల న్యాయమైన కోరికలను
## తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
వీఆర్ఏల న్యాయమైన కోరికలను తక్షణమే ప్రభుత్వం తీర్చాలని నవీన్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎదుట గత 11 రోజులుగా సమ్మె చేస్తున్న విఆర్ఏలను నవీన్‌బాబు ఆర్మీ అధినేత నవీన్‌బాబు స్థానిక లాయర్ భజన సతీష్‌తో కలిసి గురువారం దీక్షలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వం 2020లో విఆర్ఏలకు పే స్కేల్ ఇస్తానని ప్రకటించి ఇప్పటివరకు ఇవ్వకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ విషయం మీద విఆర్ఏలు ఎన్నోసార్లు నిరసనలు ఇచ్చిన ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని, అర్హత కలిగిన వాళ్ళకు వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విఆర్ఏల సంఘం అధ్యక్షుడు బర్ల నాగేశ్వరరావు, సభ్యులు ఎం.శ్రీనివాసరావు, బర్ల ముత్యం, బర్ల సాయి, అరుణ, గద్దల వీరయ్య, పొడిల వీరస్వామి, కావుల సరోజిని, బాబు, నవీన్‌బాబు ఆర్మీ సభ్యులు మాజీ హరీష్, బోనం నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# గ్రానైట్ రంగానికి ప్రోత్సాహం ఇవ్వాలి

**లక్షమందికి ఉపాదినిచ్చే ఏకైక సంస్థ ఇదే**

**ఈనెల6న నూతన**

**కార్యవర్గ ప్రమాణ స్వీకారం**

**హాజరుకానున్న మంత్రి,**

**ఎంపీలు, ఎమ్మెల్యేలు**

**పాత్రికేయుల సమావేశంలో**

**ఉప్పల వెంకటరమణ**




*ప్రభాతవార్త ప్రత్యేకప్రతినిధి, ఖమ్మం*

ఖమ్మం జిల్లాలో సింగరేణి తర్వాత ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షమందికి ఉపాధి కల్పించే ఏకైక రంగం గ్రానైట్ పరిశ్రమేనని ఉప్పల వెంకటరమణ అన్నారు. ఖమ్మం గ్రానైట్ స్లాబ్ ఓనర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయన గురువారం పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక గత నెల 17వ తేదీన ఏకగ్రీవంగా జరిగింది. గురువారం నూతన కార్యవర్గాన్ని గత పాలకవర్గం అధ్యక్షుడు తమ్మినేని వెంకట్రావ్ మీడియాకు పరిచయం చేశారు. వెంకట రమణ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా విడిపోయిన తర్వాత ఉపాధి రంగంగా ఒక్క గ్రానైట్ పరిశ్రమలు మాత్రమే మిగిలాయన్నారు. బొగ్గుగనులతో సహా వివిధ పరిశ్రమలు కొత్తగూడెం జిల్లాలోకి వెళ్లాయని, మిగిలిన గ్రానైట్ పరిశ్రమను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తుందని, స్లాబ్ సిస్టమ్‌లో 40శాతం రాయితీతో నడుపుకునే అవకాశం కూడా కల్పించారని చెప్పారు. అందుకు ప్రభుత్వానికి తమ సంఘం తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

**సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి**

ప్రభుత్వం కొన్ని సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఆయన కోరారు. గత 5ఏళ్లుగా పరిశ్రమలకు ఇవ్వాల్సిన రాయితీలు ఇవ్వకుండా ఆపేశారని, అదేవిధంగా జీవో 18 నుంచి 24 వరకు చేసిన మార్పులు తమ పరిశ్రమలకు ఇబ్బందికరంగా మారాయని పేర్కొన్నారు. దీనివల్ల ఇప్పటి వరకు ఉన్న పన్నులపై అదనంగా 15శాతం వసూలు చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. 0.4శాతం పర్మిట్ ఫీజు పేరుతో హెక్టారుకు రూ.8లక్షలు కట్టాల్సి వస్తుందని అన్నారు. ఇటువంటి ప్రయోగాలు ఏపీ సర్కారు చేసి ఉపసంహరించుకుందని ఆయన తెలిపారు. ఉమ్మడి జిల్లాలో సింగరేణిలో 75వేల మందికి ఉపాధి లభిస్తుండగా గ్రానైట్ పరిశ్రమల్లో లక్షమంది ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. పరిశ్రమలకు ముడిసరుకు సమస్య ఏర్పడిందని అన్నారు. చిన్న క్వారీలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వనందున ముడిసరుకు సమస్య ఏర్పడుతుందన్నారు. చిన్న క్వారీలకు వెంటనే అనుమతులు ఇవ్వాలని తమ సంఘం కోరుతుందని చెప్పారు. ఇటీవల ఇదే అంశాలపై చీఫ్ సెక్రటరీ సోమేశ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చామని చెప్పారు. సంఘం మాజీ అధ్యక్షులు పారా నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రానైట్ పరిశ్రమను వ్యాపార దృష్టితో కాకుండా ఉపాధి కల్పించే రంగంగా గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలు అందకపోవటం వల్ల జిల్లాలోని 200 పరిశ్రమల్లో 30శాతం వరకు సిక్ అయ్యే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఒరిస్సా నుండి ముడిసరుకు తెచ్చుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన పేర్కొన్నారు. మాజీ అధ్యక్షులు తమ్మినేని వెంకట్రావ్ మాట్లాడుతూ మంత్రి అజయ్‌కుమార్, మంత్రి కేటీఆర్, ఎంపీ నామ నాగేశ్వరరావుతో సహా ప్రజాప్రతినిధుల సహకారంతో పరిశ్రమలు పనిచేస్తున్నాయని అన్నారు. మరింత ప్రోత్సాహం కావాలన్నారు.

**ఈనెల 6వ తేదీన ప్రమాణ స్వీకారం**

ఈనెల 6వ తేదీన నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఖమ్మంలోని హరిత గార్డెన్‌లో జరుగుతుందని చెప్పారు. నూతన అధ్యక్షుడుగా ఉప్పల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా ఎన్.శ్రీనివాసరెడ్డి, కోశాధికారిగా డి.రాకేష్, ఉపాధ్యక్షులుగా ఎస్.కె.ఖాసీం, కె.వీరభద్రరావు, సహాయ కార్యదర్శిలుగా టి.వాసు, డి.రఘురాంరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. కార్యవర్గ సభ్యులుగా బి.లాల్‌ప్రతాప్, షేక్ రియాజ్, బి.వి.రంగారావు, ఏ.నాగేశ్వరరావు, టి.రవికుమార్ ఎన్నికైనట్లు తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథిరెడ్డి, ఎం.పి.నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, మేయర్ పునుకొల్లు నీరజ, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, రాములునాయక్, కందాళ ఉపేందర్‌రెడ్డి, సిఎల్పీనేత భట్టి విక్రమార్క, తెలంగాణ గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు, వివిధ పార్టీల నాయకులు హాజరు అవుతారని తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ నాయకులు ఫణికుమార్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మేయర్

**84 మందికి గాను రూ.35.98లక్షల విలువైన చెక్కులు పంపిణీ**

*కార్పొరేషన్ ఆగస్టు 4 ప్రభాతవార్త*




రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు నగర మేయర్ పునుకొల్లు నీరజ సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఖమ్మం నియోజకవర్గం వివిధ వ్యాధి బాధలతో ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 84 సీఎంఆర్ఎఫ్ చెక్కులకుగాను 35.98 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఖమ్మం వీడీయోస్ కాలనీలోని రవాణా శాఖమంత్రి పువ్వాడ క్యాంపు కార్యాలయంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఒకప్పుడు ప్రభుత్వం నుంచి చెక్కులు రావాలంటే అది పెద్ద గొప్పవిషయంగా చూసేవారని, కానీ నేడు సంక్షేమానికి సంబంధించిన కోట్ల రూపాయల చెక్కులను తెలంగాణా ప్రభుత్వం ద్వారా మన మంత్రి హైదరాబాద్ వెళ్లి వస్తూనే ఏదోరకమైన చెక్కులను పేదలకు సంబంధించిన సంక్షేమాలకు సంబంధించిన అనేక రకాల పథకాలను కళ్యాణలక్ష్మి , షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు తీసుకొని పేద ప్రజలకు అందించాలని, వారు ఎప్పుడు నిరంతరం ఆలోచిస్తూ పేదలకు అందిస్తారని ఆమె అన్నారు. ఇప్పటి వరకు 3030 చెక్కులకు గాను రూ.12.68, 650 కోట్ల రూపాయలు పంపిణీ చేయటం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, డిప్యూటీ మేయర్ ఫాతిమా ముక్తారా, ఏఎంసీ ఛైర్మన్ లక్ష్మీ ప్రసన్న, కార్పొరేటర్లు పల్లా రోజ్‌లీనా, పాకాలపాటి విజయనిర్మల, దోరేపల్లి శ్వేత, కమర్తపు మురళి, దండా జ్యోతి, సిటీ గ్రంథాలయం ఛైర్మన్ అష్రీఫ్, నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, షకీనా ఆరెంపుల, వీరభద్రం, హెచ్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులందరికీ సక్షేమ పథకాలు మంజూరు చేయాలి

*కార్పొరేషన్ ఆగస్టు 4 ప్రభాతవార్త*

ఖమ్మం నగరంలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో అప్లై చేసుకున్న కార్మికులందరికీ సంక్షేమ పథకాలను మంజూరు చేయాలని ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో డిప్యూటీ లేబర్ కమిషనర్ రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జి.రామయ్య మాట్లాడుతూ జిల్లాలో భవన నిర్మాణ కార్మికులు వేలాది మంది సంక్షేమ పథకాలకు అప్లై చేసుకొని ఏళ్లు గడుస్తున్నా మంజూరు చేయటంలో జాప్యం జరుగుతుందని వాటిని వెంటనే మంజూరు చేయాలని వారు కోరారు. కార్మికులకు ఇచ్చే మ్యారేజ్ గిఫ్ట్, డెలివరీ గిఫ్ట్, నాచురల్ గిఫ్ట్, యాక్సిడెంటల్ బెనిఫిట్స్ పెంచాలని కోరారు. సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ మంజూరు చేసేవరకు కార్మికులు ఉద్యమించాలని వారు కోరారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో అవినీతిపరులకు నిలయంగా మారిందని ఆరోపించారు. ఇప్పటికే కొద్ది మంది లబ్ధిదారులకు రావాల్సిన పథకాలు సంవత్సరాలు గడుస్తున్నాయని వాటిని కాలయాపన చేయకుండా లబ్ధిదారులకు వెంటనే మంజూరు చేయాలని కోరారు. లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్టీయు అనుబంధం) జిల్లా అధ్యక్షులు పేరబోయిన వెంకన్న, జిల్లా కార్యదర్శి గోసు పుల్లయ్య, జిల్లా నాయకులు బోడ నాగేశ్వరరావు, శీలం లెనిన్, గుగులోత్ పటేల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళిక... పకడ్బందీగా అమలు

*రఘునాథపాలెం ఆగస్టు 4 ప్రభాతవార్త*

పక్కా ప్రణాళికతో రైతుల్ని ప్రోత్సహించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు దిశగా ఉద్యానవన పట్టుపరిశ్రమల శాఖ దృష్టి సారించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తల ఉత్తర్వులు పురస్కరించుకొని ఈ పంటల్ని ప్రోత్సహించి పకడ్బందీగా అమలు కావటానికి మార్గదర్శకాలపై కార్యాచరణ రూపొందించారు. ఖమ్మంజిల్లా ఉద్యాన వన పట్టు పరిశ్రమ శాఖ సమన్వయంతో ఆదర్శ మండలంగా రఘునాథపాలెం పంటల మెళుకువల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టి పెట్టారు. ఈ మేరకు ఆశాఖ జిల్లా అధికారిణి జి.అనసూయ , డివిజన్ అధికారి జి.సందీప్‌కుమార్ సంయుక్తంగా పంటల సాగుకు పెద్దఎత్తున రైతులను ప్రోత్సహించి గురువారం గ్రామాలబాటపట్టారు. ఈ మండలంలోని అత్యధిక శాతం గిరిజన లంబాడీ, సన్న, చిన్నకారు రైతులకు అవగాహన కల్పిస్తూ వివిధ గ్రామాల్లో సాగుకు ఉపయోగపడు పొలాలను, సాగుచేస్తున్న క్షేత్రస్థాయి పొలాలను సైతం పరిశీలించారు. ప్రధానంగా సాగుచేసి పెరిగినటువంటి ఆయిల్‌ఫామ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ రైతులకు పలు సూచనలు చేశారు. జిల్లా స్థాయి అధికారుల బృందం రఘునాథపాలెం మండలంతో పాటు అర్బన్ మండలంలో కూడా దృష్టి సారించింది. తక్కువ పెట్టుబడి పెట్టండి, అధిక లాభాలు



ఘడించాలని, వాస్తవ పరిస్థితులను పంట పొలాల వద్దకు వెళ్లిన ఈ బృందం రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, అవలంభించాల్సిన పద్ధతులపై వివరించి రైతులను చైతన్యపరిచారు. సంప్రదాయేతర పంటల్లో భాగంగా ఆయిల్‌ఫామ్ సాగుమీద ప్రత్యేక దృష్టి సారించి రైతులను ప్రోత్సహిస్తున్నారు. రఘునాథపాలెం మండలంలోని పాపటపల్లి, చిమ్మపూడి, రఘునాథపాలెం, బూడిదంపాడు గ్రామాల్లోని రైతులు సాగు చేసిన మిరప నర్సరీలు, మిరప మొక్కలు వాటి వినియోగాన్ని సైతం వివరించారు. ఆయిల్‌ఫామ్ సాగుచేసే ఎస్టీ, ఎస్సీ, బీసీ రైతులతో రాయితీపై డ్రిప్ పరికరాలు సైతం అందజేయనున్నారు. ఈ పంటల సాగుకు దరఖాస్తు చేసుకున్న 15 రోజుల వ్యవధిలో డ్రిప్ పరికరాలను సైతం పొందవచ్చును. రఘునాథపాలెం మండలానికి 500 ఎకరాలు, అర్బన్ మండలానికి 500 ఎకరాలు కలిపి మొత్తం 1000 ఎకరాలు ఆయిల్‌పామ్ సాగు లక్ష్యంగా నిర్ణయించారు. డ్రాగన్‌ఫ్రూట్ పంటలపై రైతులను చైతన్య పరుస్తూ ప్రభుత్వం భారీగా కల్పించిన రాయితీలను సైతం సద్వినియోగం కావటానికి అధికారులు ప్రోత్సహిస్తున్నారు. అర్బన్ మండలంలోని ధ్వంసలాపురం, అల్లీపురం, వెలుగుమట్ల రెవెన్యూ గ్రామాల్లో ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులకు నిర్ణీత వ్యవధిలో డ్రిప్ పరికరాలు రైతులకు అందజేయనున్నారు. జిల్లాలోని 21 మండలాల్లో అత్యధిక సింహభాగం ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలాన్ని ఆదర్శంగా తీసుకొని ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ ప్రత్యేక దృష్టి సారించి వివిధ రకాల పంటలను పెద్దఎత్తున పండించటానికి ముందుకు వస్తున్న గిరిజన రైతులను ప్రోత్సహిస్తూ తోడ్పాటు అందిస్తున్నారు. ఖమ్మంకు కూతవేటు దూరంలో ఉన్న వివిధ గ్రామాల్లో పండిస్తున్న పుచ్చ, జామ, అరటి, బొప్పాయితో పాటు అన్ని రకాల కాయగూరలు, ఆకు కూరలు సేంద్రీయ పంటలతో పండిస్తున్న పంటలను విక్రయించుకోవటానికి ఖమ్మం మార్కెట్‌కు రవాణా చేసి సరసమైన ధరల్లో రైతు బజార్లలో వినియోగదారులకు అందుబాటులో లభ్యమవుతున్నాయి.






## ప్రతి గ్రామంలో జ్వరం సర్వే చేయాలి

### -డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బాలాజీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు04:*



ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి జ్వర సర్వే చేయాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బాలాజీ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జ్వరాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో జ్వరాలపై సర్వే చేసిరక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. యాంటీ లార్వా ఆపరేషన్ చేయాలన్నారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. డాక్టర్ పావని, వెంకటేశ్వరరావు, లింగ్యానాయక్, కృష్ణ, రాంప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 11వ రోజుకు చేరిన వీఆర్ఏల నిరవధిక సమ్మె

*అశ్వాపురం,ఆగష్టు04,ప్రభాతవార్త*



తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం వీఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరింది.సమ్మెలో భాగంగా గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్దనుండి అశ్వాపురం ప్రధాన కూడలివరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయ మార్గంలోవున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. వీఆర్ఏలు శేఖర్,నాగయ్య,ప్రదీప్,రెడ్డి నర్సింహారావు, హరీష్,నరేష్,కన్నమ్మ,రెడ్డి ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు యూనిసెఫ్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు

*అశ్వాపురం,ఆగష్టు04,ప్రభాతవార్త.*




యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్స్ ఫండ్ ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రంలోని దోసపాటి రంగారావు-భారతి కళ్యాణమండపంలో బాల సభ,మహిళా సభల గురించి అశ్వాపురం సర్పంచ్ బానోత్ శారద అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా యూనిసెఫ్ నోడల్ ఆఫీసర్ కె నాగమణి,ఫీల్డ్ కో ఆర్డినేటర్ కె నాగేశ్వరరావు,కో ఆర్డినేటర్ ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపికచేసిన 10పైలెట్ పంచాయతీలలో బాలసభ,మహిళా సభ నిర్వహించి,బాలల హక్కులను,మహిళా హక్కులను వివరిస్తున్నట్లు తెలిపారు.పనినుండి బాలలను విముక్తిచేసి పాఠశాలలో చేర్పించాలని,బాలల పరిరక్షణే ధ్యేయంగా మనమంతా కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ,ఎంపీడీఓ వరప్రసాద్,ఎంపీఓ శ్రీనివాస్, వైద్యాధికారి మణికంఠరెడ్డి,ఐసీడీఎస్ సూపర్‌వైజర్,పంచాయితీ కార్యదర్శి కృష్ణచైతన్య, అంగన్‌వాడీ టీచర్లు,ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు,మహిళలు పాల్గొన్నారు.

# వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### -సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు

### -టీపిసిసి వైస్ ప్రెసిడెంట్ పొదెం వీరయ్య

*మణుగూరు రూరల్,ఆగష్టు 04 :ప్రభాతవార్త*

వీఆర్ఏల సమస్యలు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ వెంటనే పరిష్కరించాలని భద్రాచలం శాసన సభ్యులు,జిల్లా అద్యక్షులు,టీపిసిసి వైస్‌ప్రెసిడెంట్ పొదెం వీరయ్య డిమాండ్ చేశారు. గురువారం మణుగూరు తహశీల్ధార్ కార్యాలయలం ఎదుట వీఆర్ఏల చేపట్టిన నిరవధిక సమ్మె 11వ రోజు సందర్బంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షులు పీరినాకి నవీన్ అధ్యక్షతన పార్టీ శ్రేణులతో కలిసి ఆయన దీక్ష శిబిరం చేరుకుని వారికి పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ..



వీఆర్ఏల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతుందని..వీఆర్ఏల పే స్కేల్ తదితర న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో రాబోయే అసెంబ్లీ సమావేశాలలో సిఎల్‌పి నాయకులు మల్లు భట్టి విక్రమార్కతో కలిసి న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. తొలుత మండల కేంద్రంలోని వీఆర్ఏలు సాలయ్య,భాగ్యలక్ష్మీ,అనిల్,వెంకటేశ్వర్లు,నర్సయ్యలు 11వరోజు నిరవధిక సమ్మె కొనసాగుతున్న సందర్బంగా దీక్షా శిబిరంనుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పినపాక నియోజకవర్గ కన్వీనర్ చందా సంతోష్ కుమార్,తాటి బిక్షం, నితిన్, నాగేంద్రబాబు, మహేష్‌లు పాల్గొన్నారు.



## విద్యార్థిని శ్రీవల్లికకు రూ.10వేలు ఆర్థికసాయం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు04:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణిమైన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్(ఎంవీటీసీ) వారి ఆధ్వర్యంలో గురువారం అశ్వాపురం మండలం కట్టవారిగూడెం గ్రామానికి చెందని గిరిజన విద్యార్థిని కట్టం శ్రీవల్లికకు ఉన్నత చదువుల కోసం రూ.10వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. మణుగూరు ఏరియా జీఎం జక్కం రమేష్ చేతులమీదుగా విద్యార్థినికి రూ.10వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఎంవీటీసీ మేనేజర్ జి.నాగేశ్వరరావు, జి.లక్ష్మణ్, టీబీజీకేఎస్ నాయకులు కోటా శ్రీనివాస్, సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, ఎంవీటీసీ శిక్షకులు బోగ శంకరయ్య, కీర్తి శ్రీనివాస్, సింగరేణి సేవాసమితి సభ్యులు ఎస్డీ నాసర్‌పాషా, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ దీక్షలకు సంపూర్ణ మద్దతు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు4 :*



మణుగూరు మండల కేంద్రంలో వీఆర్ఏలు గత 11రోజులుగా చేస్తున్న నిరవధికదీక్షలకు సీపీఐ మండల పార్టీ నాయకులు తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. గురువారం ఆ పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు దుర్గ్యాల సుధాకర్, జంగం మోహన్‌రావులు సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. అసెంబ్లీలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలుచేయాలని, వీఆర్ఏలకు ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సోందె కుటుంబరావు, కేవీ.నారాయణ, కనితి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ సోషల్ మీడియా వారిపై చర్యలు తీసుకోవాలి

### - బీజేపీ మణుగూరు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు4 :*



భారత జాతీయజెండాను అగౌరవపరుస్తూ ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టిన టీఆర్ఎస్ సోషల్‌మీడియా సభ్యునిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని భారతీయజనతాపార్టీ మణుగూరు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలో సీతంపేటకు టీఆర్ఎస్ సోషల్‌మీడియా కార్యకర్తపై తక్షణమే మానవహక్కుల సంఘం కలుగజేసుకొని ఈ సంఘటనపై తగు నివేధిక తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జరిగిన సంఘటనకు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఏమీ సంబంధం లేనట్లు వ్యవహరిస్తు న్నారన్నారు. సోషల్‌మీడియాలో పోస్టుపెట్టిన వ్యక్తి టీఆర్ఎస్‌పార్టీకి చెందిన కార్యకర్తేనని, ఇదేనా మీపార్టీ వారికి నేర్పిస్తున్న విధానమని ప్రశ్నించారు.

## సుఖ ప్రసవానికి యోగా ఎంతో అవసరం

*పినపాక, ఆగస్టు 4, ప్రభాతవార్త:*



గర్భిణీతో ఉన్న మహిళలు క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల సుఖ ప్రసవం అవడంతో పాటు తల్లి, శిశువులు ఆరోగ్యంగా ఉంటారని పినపాక ప్రాథమిక వైద్యశాల వైద్యులు డా. శివ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం సుమారు 60 గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గర్భిణీలు మొదటి నెల నుంచి క్రమం తప్పకుండా వైద్యుల సలహాలతో వ్యాయామాలు చేస్తూ యోగా, ధ్యానం వంటి సాధనాలు చేయాలని తద్వారా మంచి ఫలితాలు ఉంటాయనిసూచించారు. ఈ విషయమై ఆరోగ్య కార్యకర్తలు గర్భిణీల ఇళ్లకు వెళ్లి యోగాసనాలపై అవగాహన కల్పించి వారు క్రమం తప్పకుండా యోగాసనాలు చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించిన యోగాసనాల శిక్షణపై ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. యోగాసనాల వల్ల గర్భిణీలకు సుఖ ప్రసవం అవుతుందని బిడ్డకు అవయాలు సక్రమంగా పెరుగుతాయని, ఆపరేషన్ సంఖ్య తగ్గించవచ్చని తెలిపారు. వీటితో పాటు వైద్యులు సలహాలు, సూచనలు పాటిస్తూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఆశాలు, ఏఎన్ఎంలు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

*పినపాక, ఆగస్టు 4, ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా ఉన్నటువంటి అంగన్‌వాడీ సెంటర్‌లలో తల్లిపాల వారోత్సవాలను జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సెంటర్‌లలో అంగన్‌వాడీ టీచర్లు తల్లిపాల ప్రాముఖ్యతపై బాలింతలకు, గర్భిణులకు అవగాహన కల్పించడం జరిగింది. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోగా ముర్రుపాలు పట్టిస్తే పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగడంతో వ్యాధుల భారినపడకుండా ఉంటారని సూచించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించబడు తాయని తెలిపారు. ఆయా కార్యక్రమాలలో, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, బాలింతలు, గర్భిణీలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# దంచి కొట్టిన వర్షం.. పొంగి పొర్లిన వాగులు..

ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు నియోజకవర్గంలో గురువారం సాయంత్రం వర్షం దంచి కొట్టింది. గంటపాటు కుండపోతగా కురియడంతో వాగులు పొంగి ప్రవహించాయి. జులై నెల నుంచి



ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో వర్షపు నీరు వచ్చినది వచ్చినట్టుగా పొర్లిపోతున్నాయి. చిన్నపాటి వర్షానికే వాగులు పెద్దఎత్తున పొంగుతున్నాయి. టేకులపల్లి మండలంలోని బోడు-కొప్పురాయి మధ్య మోద్దులగూడెం సమీపంలో పారికలవాగు పొంగి ప్రవహించింది. గంటపాటు రాకపోకల్ని నిలిపేసింది. హరిజనవాడ-రాంపురం మధ్య రాళ్లవాగు కూడా పొంగి ప్రవహించింది. చింతల్లంక-కొండంగులబోడు మధ్య వాగు పొంగి



ప్రవహించాయి. ఇదిలా ఉండగా, భారీ వర్షానికి రోడ్డుపైనే వాగును మరిపించే విధంగా నీటి ప్రవాహం వచ్చింది. ఇల్లెందు-కొత్తగూడెం ప్రధాన రహదారిలోని బొమ్మనపల్లి సమీపంలో కారుకొండ క్రాస్‌రోడ్డు వద్ద మోకాలి లోతులో రోడ్డుపై వరద ప్రవహించి అక్కడి ప్రజలకు ఇబ్బంది కలిగించింది. ఎడతెరిపి లేకుండా రోజూ కురుస్తున్న వర్షాలకు వ్యవసాయ పనులు పూర్తిగా నిలిచి పోయాయి. మొలకెత్తిన పత్తి మొక్కలు అధిక నీరుతో ఎదుగుదల లేకుండా పోయింది. వరినార్లు వేసే పరిస్థితి లేకుండా పోతుందని రైతులు వాపోతున్నారు. మరో పక్క దుక్కులు సిద్ధం చేసి మిరపనారు వేసేందుకు సిద్ధంగా ఉన్నా, రోజూ కురుస్తున్న వర్షాలకు మిరపనారు వేసే పరిస్థితి లేకుండా పోయింది. మొక్కజొన్న ఇతర పంటలు కూడా ఎదుగుదల లేక, పొలాల్లో గడ్డి విపరీతంగా పెరుగుతుందని అంటున్నారు. నిరంతర వర్షాలకు రహదారులు కూడా ఛిద్రమవుతున్నాయి. రాకపోకలకు ఎక్కడ గుంత ఉందో, ఎక్కడ లేదో కనిపించని పరిస్థితి ఏర్పడింది. ఏజెన్సీ ప్రాంతంలో వాగులు నిరంతరంగా పొంగి ప్రవహిస్తూనే ఉన్నాయి.



చెరువులు, చిన్న ప్రాజెక్టులు నిండుకుంటను మరిపించే విధంగా నీరు చేరి అలుగులు పొంగి ప్రవహిస్తున్నాయి. అనిశెట్టిపల్లి నుంచి సంపత్‌నగర్ వెళ్లే మార్గంలోని పుణ్యపు వాగు రోజూ ఒకమారైనా వర్షానికి రాకపోకల్ని నిలిపేస్తుంది. అక్కడ పెద్ద వంతెన నిర్మించాలని సంపత్‌నగర్, మర్కోడు, ఆళ్లపల్లి ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులను బాల శాస్త్రవేత్తలుగా తీర్చి దిద్దాలి:చలపతిరాజు

ఇల్లెందు, ప్రభాతవార్త : విద్యార్థులను బాల శాస్త్రవేత్తలుగా తీర్చి దిద్దడానికి ఇన్‌స్పైర్ మనాక్ అనే పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సైన్స్ అధికారి ఎస్.చలపతిరాజు కోరారు. గురువారం ఇల్లెందులోని సింగరేణి కాలరీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో కొత్తగూడెం డివిజన్ పరిధిలోని సైన్స్, గణితం ఉపాధ్యాయులకు ఇన్‌స్పైర్ మనాక్‌పై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి విద్యార్థుల్లో నూతన అన్వేషణ పట్ల అవగాహన కలగజేయడం వల్ల వారిలో శాస్త్రీయ వైఖరులు అభిరుచులు కలుగుతాయన్నారు. ముందుగా ఉపాధ్యాయులు ఇన్‌స్పైర్ పథకంపై పూర్తి అవగాహన కలిగి



ఉండాలన్నారు. ఈ ఏడాది నుంచి ఇన్‌స్పైర్ అవార్డు గ్రహీతలకు ఐఐటి, ఎన్ఐటి తదితర వాటిల్లో రెండు శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థుల వివరాలు నమోదు సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఒక్కో విద్యార్థికి రూ.10 వేలు లభిస్తాయని, రాష్ట్రస్థాయిలో ఎంపికైన వారికి రూ.20 నుంచి 30 వేల వరకు అందజేయడం జరుగుతుందన్నారు. నూతన అన్వేషణలకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే విద్యార్థికి, ఉపాధ్యాయుడికి మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఆగస్టు 31వ తేదీ నాటికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. డేటా ప్రెసిడెంట్ శ్రీనివాస్ నూతన అంశాలు, విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలను ఎలా అభివృద్ధి చేయాలో వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో పిల్లి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు, రిసోర్స్ పర్సన్స్ బి.సంపత్‌కుమార్, వి.మధు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం



వైరారూరల్,ఆగస్ట్04,ప్రభాతవార్త: వైరా మండలం ఖానాపురం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్ హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్, తెలంగాణ ప్రభుత్వం గర్భిణీ స్త్రీలు, బాలింతల విషయంలో ఎంతో ముందుచూపుతో పనిచేస్తూ వారి యొక్క ఆహార విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని వారికి పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అన్నారు.

అట్టి పౌష్టికాహారాన్ని గర్భిణీ స్త్రీలు, బాలింతలు సమయానుకూలంగా ఉపయోగించుకొని గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, అలాగే చిన్న పిల్లల ఆరోగ్యం విషయంలో అంగన్‌వాడీ టీచర్,అలాగే గ్రామంలో పనిచేస్తున్న సిస్టర్స్, ఆశా వర్కర్ వారి యొక్క సూచనల మేరకు నడుచుకొని ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, సిస్టర్, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించండి : ఎంఈవో



ఇల్లెందు, ప్రభాతవార్త : తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాల్లో చదివిస్తే సకల సౌకర్యాలు ఉన్నాయని ఇల్లెందు ఎంఈవో, చల్లసముద్రం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిల్లి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని చల్లసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా పాఠశాలకు రెగ్యులర్‌గా పిల్లల్ని పంపించాలని, అన్ని పరీక్షలకు హాజరయ్యే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను స్థానిక సర్పంచి, ఉపసర్పంచి సమక్షంలో అందించారు.

## బ్రాహ్మణపల్లి, మాటూరుపేటలో వైద్యశిబిరం

వైరా,ఆగస్ట్04,ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి, మాటూరిపేటలో గురువారం వైరా ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఆ ప్రాంత ప్రజలను డాక్టర్ నాగరాజు పరిశీలించారు. దగ్గు, జలుబు, జ్వరం, షుగర్, బిపి పరీక్షించి అవసరమైన వారికి మందులు అందించారు. ఈ వైద్యశిబిరంలో బ్రాహ్మణపల్లి దవాఖానా వైద్యురాలు, డాక్టర్ రిషిత, హాస్పిటల్ సూపర్‌వైజర్, అనంతరాములు, శిరీష, ఆశా, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## ముర్రుపాలే బిడ్డ ఆరోగ్యానికి శ్రేయస్కరం



టేకులపల్లి,ఆగస్టు4 ప్రభాతవార్త: బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి నుండి వచ్చే ముర్రు పాలే బిడ్డ భవిష్యత్తు ఆరోగ్యానికి శ్రేయస్కరం అని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కె. అనురాధ అన్నారు. గురువారం టేకులపల్లి సెక్టార్‌లోని బద్దుతండా గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి పాలు, ముర్రు పాల ప్రాముఖ్యత గురించి బాలింతలకు, పాలిచ్చే తల్లులకు కిశోర బాలికలకు వివరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భూక్య చిన్ని, అంగన్‌వాడీ టీచర్స్ సునిత, సుజాత, ఆయా మారు,గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



టేకులపల్లి,ఆగస్టు4 ప్రభాతవార్త: వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ముఖ్యమంత్రి గద్వాల్,మహబూబ్‌నగర్‌లో జరిగిన సభలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వాల్మీకి బోయ సంఘ ఐక్య కార్యకరణ కమిటీ రాష్ట్ర నాయకులు నందకిషోర్, మురికి వెంకన్నలు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. గురువారం వారు ఇక్కడ మాట్లాడుతూ 16 అక్టోబర్ 2007న వనపర్తి బహిరంగ సభలో సీఎం కేసీఆర్ వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని చెప్పారని అన్నారు.వాల్మీకి బోయలపై చెలప్ప కమీషన్ వేశారని, 2017లో 67శాతం శాసనసభలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని లేకుంటే దశల వారిగా నిరసనలు, రాస్తారోకోలు చేపడతామని అన్నారు. అనంతరం ధర్నాచేసి తహశీల్దార్ కె.వి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వాల్మీకి బోయ సమితి నాయకులు ఏడు కొండలు, మురికి సత్యం, వీరలక్ష్మి, భాగ్యలక్ష్మి, హనుమంతు, వెంకటమ్మ, నల్లమోతు సతీష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాలకు ముఖాముఖి



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలో కారుణ్య నియామకాల కొరకు మెడికల్ అన్‌ఫిట్ అయిన ఏడుగురు ఉద్యోగుల వారసులకు గురువారం జీఎం కార్యాలయం పర్సనల్ విభాగంలో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు మాట్లాడుతూ ఇల్లెందు ఏరియా జేకే-5 ఓసీ నుంచి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ అన్‌ఫిట్ అయిన ఏడుగురు ఉద్యోగుల వారసులకు వారి కుటుంబ సభ్యుల, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూ నిర్వహించి అన్ని వివరాలు నమోదు చేశామని తెలిపారు. ఇంటర్వ్యూలు పూర్తయిన తర్వాత అందరినీ వైద్య పరీక్షల కొరకు పంపించి తరువాత నియామక ఉత్తర్వులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఏజెంట్ బొల్లం వెంకటేశ్వర్లు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి.శ్రీహరి, మేనేజ్మెంట్ ట్రైనీ సాయిస్వరూప్, జూనియర్ అసిస్టెంట్ జి.రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ శుక్రవారం సందడిలో మహిళలు

**దమ్మపేట రూరల్,ఆగష్టు4 ప్రభాతవార్త :** మహిళలు శ్రావణమాసంలో అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకునే పండుగలలో శ్రావణ శుక్రవారం ప్రధానమైనది. ఈ మాసంలో రెండవ శుక్రవారంగా వచ్చే శుక్రవారాన్ని శ్రావణశుక్ర వారంగా భావించి ప్రతి ఇంటా ఇల్లాలు, ఇంటి





ఆడపడుచులు తమ శక్తి కొలది లక్ష్మీదేవీ వ్రతం చేసుకోవడం హిందువుల సాంప్రధాయంగా పూర్వపురోజులనుండి ప్రాచుర్యంలో ఉంది. ఇందుకు ప్రభుత్వ కార్యాలయాలు సైతం సెలవురోజుగా ప్రకటిస్తుందంటేనే ఈ రోజుకి ఎంత ప్రాముఖ్యత ఇస్తున్నారో తెలుస్తుంది. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు, యువతులు పట్టణంలోని ఫ్యాన్సీ ధుకాణాల్లో, గాజుల షాపుల్లోనూ, వస్త్ర దుకాణాల్లోనూ, చివరికి పూల దుకాణాల్లోనూ మహిళలు గత వారం రోజులనుండే సందడే సందడి చేస్తున్నారు. దీంతో మండల వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. సంవత్సరానికి ఒకసారి వచ్చే ఈ మహిళా పండుగకు మహిళలు శ్రావణమాసం పూజా అనంతరం తోటి మహిళలను పండుగ రోజు తమ ఇళ్ళకు పిలిపించుకొని లక్ష్మీదేవి స్వరూపిణిలా భావించుకొని వాయినాలు ఇస్తూ, ఒకరికి ఒకరు " ఇస్తినమ్మ వాయినం – పుచ్చుకొంటినమ్మ వాయినం " అంటూ పాదాబివందనం చేసుకొని తోటి మహిళలచే దీవించమని అక్షింతలు వేయించుకుంటారు. ఇలా ఆధ్యాంతం పండుగ వాతావరణంలో ఇంటిల్లాపాది సుఖసంతోషాలతో జరుపుకుంటారు.

**అధికరేట్లతో సతమతం :.**

ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో జరుపుకునే శ్రావణమాస పూజలో లక్ష్మీదేవికి నూతన వస్త్రాలను సమర్పించి, వాటిని ఆ ఇంటి మహిళ ధరిస్తే సిరిసంపదలు తులతూగుతాయని నమ్మే భక్తులకు ఆర్థికంగా ఉన్న అధికరేట్లతో సతమతం అవుతున్నారు. ప్రతి వస్త్ర దుకాణంలో గానీ, ఫ్యాన్సీ దుకాణాల్లో గానీ , కొబ్బరికాయలు, అరటి పండ్లు, వంటి చిన్న చిన్న దుకాణాల్లో సైతం అధిక ధరలకు వివిద సామాగ్రిని విక్రయిస్తూ భక్తులనుండి అధిక లాభాలను ఆర్జిస్తున్నారని భక్తులు సతమతం అవుతున్నారు. ఎంతో విశిష్టమైన చామంతి పూవులను ఈ శ్రావణమాసం రోజున వ్రతంలో పూజిస్తే చాలా మంచి ఫలితాలను పొందవచ్చుననేది భక్తుల విశ్వాసం. ఈ విషయాన్ని పసిగట్టిన దుకాణదారులు ఒక్కొక్క చామంతి రేటును 6నుండి 8రూపాయల వరకు అవకాశాన్ని బట్టి విక్రయిస్తున్నారు. అరటి పండ్లు డజను మీడియం క్వాలిటీ 70రూపాయలనుండి, 100 రూపాయల వరకు పలుకుతుంది. ఇలా



ఒకటేమిటి అన్ని విధాలుగా సమయానుకూలంగా అధిక రేట్లతో పండుగను వ్యాపారులు వాడుకుంటున్నారు.

**సాధారణ ప్రజలకు ఆర్థిక భారం :**

శ్రావణమాసం పూజను సాదారణ ప్రజలు సైతం భక్తిశ్రద్దలతో జరుపుకుంటారు. కానీ మద్యతరగతి ప్రజలకంటే ఆర్భాటంగా కాకుండా, ఎగువ తరగతి ప్రజలకంటే ఎక్కువగా కాకుండా ఒక కొబ్బరికాయ,కొట్టి పూజ చేసుకునేవారికి ఆర్థిక భారంగా మారింది. అన్ని వస్తువులను కొనుగోలు చేయలేక సాదారణంగా దగ్గరలోని అమ్మవారి దేవాలయానికి వెళ్ళి పూజలు చేస్తారు. ఏది ఏమైనప్పటికి శ్రావణమాసం రాగానే మహిళల్లో నూతన ఉత్తేజం తారసపడుతుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

# బూస్టర్ డోస్‌కు మంచి స్పందన

**వైరా,ఆగస్ట్04,ప్రభాతవార్త:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో సాయిబాబా మందిరంలో ఏర్పాటు చేసిన శిబిరం వద్ద గురువారం జరిగిన కరోనా బూస్టర్ డోస్ కార్యక్రమానికి మంచి స్పందన ప్రజల నుండి వచ్చిందని కౌన్సిలర్ మాదినేని సునీత తెలిపారు. 60 మందికి పైగా బూస్టర్ డోస్ టీకా వేయించుకున్నారని ఆమె తెలిపారు. కరోనా నియంత్రణలో భాగంగా రెండు డోసులు వేయించుకున్న వారు సమీప కాల పరిమితి తర్వాత అర్హులైన వారు ఈ శిబిరంలో బూస్టర్ డోస్ టీకా వేయించుకున్నారని సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది, ఆర్‌పి నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# బహుజన రాజ్యంలో ప్రజలు అత్యుత్తమ ప్రమాణాలతో జీవనం

**కామేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :** బహుజన రాజ్యంలో ప్రజలు అత్యుత్తమ ప్రమాణాలతో జీవనం సాగిస్తారని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ అన్నారు. ఈనెల 14న ఇల్లందులోని పెన్షనర్స్ భవనంలో బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీ పరీక్షల అవగాహన సదస్సు విజయవంతం కోరుతూ మండలంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ ప్రపంచ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా



పోటీ పరీక్షల అవగాహన సదస్సు నిర్వహిసు _న్నట్లు తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలోని చదువుకున్న వాళ్ళు ,నిరుద్యోగులు, ఉద్యోగం కోసం ప్రిపేర్ అవుతున్న యువతి, యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. .పేదరికం పోవాలంటే మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగడానికి ఒక చక్కటి అవకాశమన్నారు. బడుగు బలహీన వర్గాలు అత్యున్నతస్థాయిలో ఉద్యోగాలు సంపాదించి పేద ప్రజలకు మార్గదర్శకులు అవ్వాలని కోరారు. బహుజన సమాజ్ పార్టీ చదువుకి ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాసరావు, కామేపల్లి మండల అధ్యక్షులు చిలుముల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి మానుకొండ ఆనందరావు, నరేష్, వెంకటేశ్వర్లు, రాము, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్దలతో పీర్ల ఊరేగింపు

**కామేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** గిరిజనులు గురువారం భక్తి శ్రద్దలతో మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ గ్రామ పురువీధుల్లో పీర్లను ఊరేగించారు. మొహరం వేడుకలను పురస్కరించుకొని సాంప్రదాయ బద్ధంగా పీర్లను ఊరేగించారు. పీర్లకు పూజలు నిర్వహించారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, భూక్యా హేమ్లనాయక్, హుస్సేన్, కిషన్, రమణ, ఉదయ్, నాగేశ్వరరావు, మధార్ పాల్గొన్నారు.



## బృహత్ పల్లె ప్రకృతి వనంలో గడ్డి మందు పిచిచారి

**కామేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలోని పల్లె ప్రకృతి వనంలో గురువారం మొక్కలు నాటారు. అదే విధంగా బృహత్ పల్లె ప్రకృతి వనంలో కలుపు మొక్కల నియంత్రణకు గడ్డి మందును పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, పంచాయితీ అనంతరాములు, గ్రామస్తులు, కూలీలు, ఇజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి



**దమ్మపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ఈనెల 9వ తేదీన జరుపుకునే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆదివాసీ జెఎసి మండల నాయకులు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని పట్వారిగూడెం రైతు వేదిక వద్ద మండల జెఎసి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎసి అధ్యక్షుడు బండారు సూర్యనారాయణ మాట్లాడుతూ ఆదివాసీ దినోత్సవాన్ని పురష్కరించుకొని ప్రతీ గ్రామంలో ఆదివాసీ జెండా ఎగురవేయాలని, ప్రదర్శనలు నిర్వహించాలని కోరారు. అదే విధంగా దమ్మపేటలో జరిగే కార్యక్రమానికి భారీగా ఆదివాసీ నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉలవల రాంబాబు, భోగ్యం సత్యం, నర్సింహరాజు, కొండ ప్రసాద్, గణేష్, రాంబాబు, నల్లబోతుల శ్రీను, రవికుమార్ పాల్గొన్నారు.

## ఆహార పదార్ధాలపై జిఎస్టీ అమలు అమానుషం



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం వస్తువుల సేవా పన్ను పేరుతో ఆహార పదార్ధాలపై జిఎస్టీ అమలు చేయడం అమానుషమని సిపిఎం జిల్లా కమిటి కార్యదర్శివర్గ సభ్యులు కె పుల్లయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆహార పదార్ధాలపై పన్ను విధించడం చూస్తుంటే గతంలో విదేశీయుల పాలనలో జరిగినట్లు చరిత్రలో చదివామని అన్నారు. ప్రస్తుతం స్వదేశి నినాదం పరిపాలిస్తున్న బిజెపి నేతృత్వంలో పాలకులు ఆహార పదార్ధాలపై పన్ను విధించడం సామాన్యులపై భారం పడుతుందని అన్నారు. సామాన్యులపై భారాలు మోపకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల అర్జున్, మండల కన్వీనర్ బి చిరంజీవి, తగరం నిర్మల, మడకం గోవిందు, వెంకటేశ్వరావు, గడ్డం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద విఆర్ఎల నిరసన



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు పలు డిమాండ్‌ల సాధనకై విఆర్ఎలు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం నాటికి 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా విఆర్ఎలు స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి విగ్రహం వద్ద వినతిపత్రం ఉంచారు. ఈ సందర్భంగా విఆర్ఎలు మాట్లాడుతూ కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా మాకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వెంటనే పే స్కేల్ జీవో అమలు చేయాలని, ప్రమోషన్‌లు కల్పించాలని, 55 ఏళ్ళు నిండిన విఆర్ఎల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు పాల్గొన్నారు.

# చిన్నారుల సంరక్షణకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతో ఉపయోగం

<u>కారేపల్లి, ఆగష్టు 4, ప్రభాతవార్త</u>

చిన్నారులకు పౌష్టికాహారం అందజేయడంతో పాటు వారి సంరక్షణకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని బాగ్యనగర్‌తండా సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్ అన్నారు సింగరేణి మండలం భాగ్యనగర్‌తండాలో గురువారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా విహెచ్ఎన్‌డి సమావేశం నిర్వహించారు. అంగన్వాడీ సిబ్బంది, అశ వర్కర్లు చిన్నారులతో ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. ఈ సంద్భంగా సర్పంచ్



మాట్లాడుతూ బిడ్డల ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అమ్మపాలే బిడ్డకు అమృతమని తల్లిపాల ప్రాముఖ్యతను తెలిపారు బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని కోరారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు గర్భిణీ స్త్రీల పరిరక్షణకు, చిన్నారుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తుందని ప్రతి ఒక్కరు వీటిని వినియోగించుకోవాలన్నారు చిన్నారుల సంరక్షణే కాకుండా వారు పాఠశాలలకు వెళ్లేందుకు ఈ కేంద్రాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ పుష్పావతి, టీచర్లు ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు

# రహదారులకు మరమ్మత్తు చేయండి



<u>కారేపల్లి, ఆగష్టు 4, ప్రభాతవార్త</u>

మండల పరిధిలోని అంతర రహదారులు వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్నాయని వాటికి తక్షణమే మరమ్మత్తులు చేయాలని ప్రజాపంథా కారేపల్లి, కామేపల్లి సంయుక్త కమిటి ఆధ్వర్యంలో గురువారం సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసారు. డివిజన్ కార్యదర్శి ఆవుల అశోక్ మాట్లాడుతూ అనేక పంచాయతీల్లో పారిశు ధ్యం లోపించి దోమలు విపరీతంగా పెరడంతో విషజ్వరాల బారిన ప్రజలు పడుతున్నారని చెప్పారు గ్రామాలలలో పారిశుధ్య పనులు నిర్వహించటంతోపాటు దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని కోరారు వర్షాలకు మండల పరిధిలోని అనేక లింక్ రహదారి మార్గాలు దెబ్బతిని గుంతలుగా మారాయన్నారు మిషన్ బగీరథ నీరు లీకేజ్ కారణంగా రహదారు పక ్కన నీరు నిలబడుతుందన్నారు. ఎంపిడివో జోక్యం చేసుకుని వీటిని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్-ప్రజాపంధా) మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, ఎస్‌వి రాకేష్, వీరన్న, భద్రన్న, లక్ష్మీనారాయణ, చర్లరాజు పాల్గొన్నారు.

# నేడు వైరాలో సిపిఐ బహిరంగ సభ

***ముస్తాబైన పట్టణం***
***తోరణాలు, జెండాలతో అలంకరణ***
***పరుచూరి గార్డెన్స్ నుంచి ప్రదర్శన***
***రింగు రోడ్డు సెంటర్‌లో బహిరంగ సభ***

<u>***వైరా,ఆగస్ట్04,ప్రభాతవార్త:***</u>

భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఖమ్మం జిల్లా 22వ మహాసభలకు వైరా పట్టణ ముస్తాబైంది. మహాసభలను పురస్కరించుకొని శుక్రవారం వైరా రింగు రోడ్డు సెంటర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. పరుచూరి గార్డెన్స్ నుంచి సాయంత్రం 4 గంటలకు ప్రదర్శన నిర్వహించనున్నారు. మహాసభల సందర్భంగా వైరా పట్టణం మొత్తం అరుణ వర్ణమైంది. సిపిఐ తోరణాలు, జెండాలతో ప్రధాన వీధులన్నింటిని అలంకరించారు. భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. పట్టణ శివార్లలో స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. వైరా పట్టణం సిపిఐ జిల్లా మహాసభలకు తొలిసారి




ఆతిధ్యమివ్వనుంది. బహిరంగ సభ ప్రాంగణానికి తెలంగాణ సాయుధ పోరాట యోధరాలు కర్నాటి సామ్రాజ్యం మైదానంగా నామకరణం చేయగా, ప్రతినిధుల మహాసభలు జరగనున్న ఎన్‌వివిఎస్ గార్డెన్స్‌కు టివి.చౌదరి నగర్‌గా, మీటింగ్ హాల్‌కు మందడపు నాగేశ్వరరావు, అచ్చైన లాలయ్య హాల్‌గా, భోజనశాలకు యలమద్ది కృష్ణ భోజనశాలగా నామకరణం చేశారు.

ప్రతినిధుల మహాసభలకు 7500 పార్టీ సభ్యులకు ప్రాతినిధ్యం వహిస్తూ 600 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు సిపిఐ జిల్లా



కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. బహిరంగ సభలో సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, జాతీయ సమితి సభ్యులు కె.శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర నాయకులు మహ్మద్ మౌలానా, ఆహ్వాన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు యర్రా బాబు, దొండపాటి రమేష్ పాల్గొననున్నారు.

# పులిగొండకు రాజకీయ రంగు



***గ్రామ ప్రజలు, భక్తులు ధర్నా***

<u>***వైరారూరల్,ఆగస్ట్04,ప్రభాతవార్త:***</u>

గొల్లపూడి గ్రామ పరిధిలోని శ్రీలక్ష్మినర్సింహాస్వామి దేవాలయంలో 4వ తారీఖు నుండి 7వ తారీఖు వరకు పలు కార్యక్రమాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. 20 రోజులుగా దేవాలయ పరిసర ప్రాంతాలతో యాగశాలకు అవసరమైన చలువ పందిళ్ళు, టెంట్లు ఏర్పాట్లు చేశారు. ఓ ప్రజాప్రతినిధి తెర చాటు రాజకీయ రంగు పులిమి ప్రభుత్వం అనుమతులు లేవంటూ యాగాన్ని అడ్డుకొని పోలీసులు దేవస్థాన అధికారులు యజ్ఞం భంగం చేసేలా కళ్యాణం ఆపేలా కుట్ర చేస్తున్నారని భక్తులు గురువారం జగ్గయ్యపేట రహదారిలో గొల్లపూడి రోడ్డు మీద ధర్నా నిర్వహించి రాస్తారోకో నిర్వహించారు. యాగం అడ్డుకుంటే దీనివలన గ్రామానికి అరిష్టమని శ్రీలక్ష్మినర్సింహాస్వామి భక్తులు, గ్రామ ప్రజలు ఆరోపిస్తు న్నారు. యాగంకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో



చేసి ఆందోళన చేశారు. పులిమేడగుట్టల్లో వెలసిన స్వయంభూ లక్ష్మినరినసంహా స్వామి ఆలయం ఉంది. ఆ ఆలయం ఎంతో పురాతనమైంది. ఈ ఆలయానికి స్తిర చరాస్తులు లెక్కకు మించి ఉన్నాయి. ఈ ఆలయానికి 180 ఎకరాలపై బడి వ్యవసాయ భూములు ధాతలు ఇచ్చినవి ఉన్నాయి. ఇవికాక ఇతరత్రా రూపేణ ఆస్తులు ఉన్నాయి. ఈ దేవాలయం ప్రభుత్వ ఆధీనంలో ఉంది ఈ ఆలయానికి ధర్మకర్త మండలి ఎండోమెంటు ఆధీనంలో ఉన్నప్పటికీ భక్తులకు సౌకర్యాల కల్పన విషయంలో కాని దేవాలయాన్ని అభివృద్ధి చేయడం విషయంలో పురోగతి లేదు. ఈ పరిస్తితుల్లో ఒక భక్తుడిగా కాట్రావత్ మోహన్‌నాయక్ ముందుకు వచ్చి దేవుడిని దర్శించుకొని అక్కడ ఉన్న అధికారుల సూచనల మీదట తన సొంత ఖర్చులతో అభివృద్ధి చేయడం కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి(దాదాపు రూ.50లక్షలు) 4వ తేది నుండి 7వ తేది వరకు సుదర్షన యాగం చేయడానికి ఏర్పాట్లు చేసుకు న్నారు. ఇప్పటివరకు కూడా గుడిమెట్లు తొక్కని మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు ఒక్కసారిగా రంగ ప్రవేశం చేసి అన్నీ కార్యక్రమాలను రద్దు చేయించారు. ఇప్పటి వరకు కోటానుకోట్ల ఆస్తులు ఉన్న గుడిని అభివృద్ధి చేయకుండా ఎవరో ఒకరు భక్తుడిగా దేవాలయాన్ని అభివృద్ధి చేస్తూ సుదర్షన యాగం భక్తి ప్రపత్తులతో చేయి తలపెడితే అందుకు దేవాలయ అధికారుల సమక్షంలో కార్యాచరణ మొదలు పెడితే రాజకీయ రంగు పులిమి అర్ధాంతరంగా అన్నీ కార్యక్రమాలను రద్దు చేయడం పట్ల భక్తులు, పరిసర ప్రాంత గ్రామాల్లో ప్రజలు భక్తులు ఆవేదన చెందుతున్నారు.




## ఆజాద్‌కి గౌరవ యాత్రను విజయవంతం చేయండి

<u>కారేపల్లి, ఆగష్టు 4, ప్రభాతవార్త</u>

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనితీరుకు నిరసనగా టిపిసిసి పిలుపు మేరకు కాంగ్రెస్ చేపట్టిన ధర్నా,ఆజాద్‌కి గౌరవ యాత్రను జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ అన్నారు.గురవారం మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర కాలంలో కాంగ్రెస్ ఆధ్వర్యం లో ఆగష్టు 9 నుండి 15 వరకు జిల్లాలో 75 కిమీ ఆజాద్‌కి గౌరవ యాత్ర పేరుతో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కూసుమంచి నుంచి పెనుబల్లి వరకు 75 కిమీ 75 మంది కార్యకర్తలకు తగ్గకుండా నిర్వహిస్తున్నారన్నారు. ఇటీవల పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డిజిల్, గ్యాస్ పెరుగుదలతో ఇబ్బంది పడుతున్న మధ్య తరగతి కుటుంబాలకు దృష్టిలో ఉంచుకొని వైరాలో 5న ఐదు మండలాల నాయకులతో ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండలం నుండి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పోలంపల్లి తండాలో పెళ్లి పత్రికల పంపిణీ



<u>కారేపల్లి, ఆగష్టు 4, ప్రభాతవార్త</u>

మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూతురు వివాహం సందర్బంగా పోలంపల్లి తండాలో పిఎస్ఆర్ యూత్ అధ్యక్షులు జర్పుల దోని, అజ్మీర యుగందర్ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి పెళ్లి పత్రిక, గడియారంలను అందచేసారు ఆగష్టు 12న పెళ్లి, 17న జరిగే రిసప్షన్‌లకు హాజరుకావాలని కోరారు ఈ కార్యక్రమంలో అజ్మీర సంపత్‌కుమార్, గుగులోతు సురిత గణేష్, దారావత్ బద్యానాయక్, మాలోతు తులసి రామ్, లాలు, లావుడ్యా సురేష్, వీరునాయక్, శ్రీను, గాంధీ, రమష్, చందర్, మంగీలాల్, అజ్మీర శాంతి,జర్పుల మీనా, వాంకుడోతు కుమార్‌లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

<u>కారేపల్లి, ఆగష్టు 4, ప్రభాతవార్త</u>



తమ న్యాయమైన కోర్కెల సాదనకు విఆర్ఎలు చేస్తున్న సమ్మెకు మద్దతుగా గురువారం విఆర్ఎలు స్తానిక సినిమా హాల్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం అందజేసారు. 11 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమని విఆర్ఎలు అన్నారు. పే స్కేలును అమలు చేయాలని అర్హులైన వారికి పదోన్నతి కలి ్పంచాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బి బాలరాజు, కొండబోయిన జ్యోతిబసు, చెవుల శ్రీను, విజయ్, వెంకటి, వెంకటేష్, అంజయ్య,కళావతి, వెంకన్న, ప్రతాప్, సత్యనారాయణ, లీలావతి, ముత్తయ్య, చిన్న, సురేష్, సుజాత, గిరీష, కవిత,కోటయ్య, ప్రభాకర్, మనోజ్ పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి సమాయత్తం కావాలి

<u>కారేపల్లి, ఆగష్టు 4, ప్రభాతవార్త</u>

వైరా నియోజకవర్గంలో సిపిఎం పార్టీని బలోపేతం చేసే క్రమంలో కార్యకర్తలు సమాయత్తం కావాలని సిపిఎం రాష్ట్ర కమిటి సబ్యులు యర్రా శ్రీకాంత్ పిలుపునిచ్చారు. రాజకీయ శిక్షణా తరగతులల్లోమాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో తెరాస కులం, మతం, ప్రాంతీయతత్వం పేరుతో ప్రజలను వేరుచేస్తున్నారని ఆరోపించారు ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను విస్మరించి ప్రజావ్యతిరేక నిరంకుశ విధానాన్ని అవలంభిస్తున్నారన్నారు ప్రజా సమస్యలపై పోరాడేది సిపిఎం మాత్రేమనన్నారు ఎరువులు,పురుగు మందుల ధరలు పెంచి రైతుల నడ్డి విరుసు_న్నారన్నారు ప్రస్తుత రాజకీయ పరిస్తితులు కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రను వివరించారు ఈ కార్యక్రమంలో వకొండబోయిన నాగేశ్వరరావు, కె నరేంద్ర, వజ్జారామారావు దేవప్రకాష్, ఎం ఏకాంబరం, ఎండి ఇస్మాయిల్, ఉమావతి, కల్తీ రామచంద్రు, పెంటయ్య పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నోటుబుక్స్ వితరణ



**తల్లాడ, ఆగస్టు 4, ప్రభాతవార్త**

తల్లాడ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు దగ్గుల రాజశేఖర్‌రెడ్డి ఆద్వర్యంలో మిట్టపల్లి జడ్పిహెచ్‌ఎస్ స్కూల్‌లో నోటు బుక్స్ వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ తల్లాడ లయన్స్ క్లబ్ తరపున నోటుబుక్స్ మిట్టపల్లి నరసింహారావు, డిసి స్పాన్సర్ చేసారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు విద్యార్దులకు నోటు బుక్స్ అందించటం సంతోషంగా ఉందన్నారు విద్యార్దులు రానున్న ఏడాది పదోతరగతిలో పదికి పది మార్కులు తెచ్చుకుని పాస్ కావాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సి దారా శ్రీనవాసరావు మాట్లాడుతూ ఈ పాఠశాలకు ప్రతి ఏడాది బుక్స్ ఇస్తున్నామని, అల్పాహారం ఇస్తున్నా విద్యార్దులు మంచిగా చదువుకుని పై స్థాయికి వెళ్లి జీవితంలో స్థిరపడి మీ ఊరికి, మీ పాఠశాలకు, మీ నాన్నకు మంచి పేరు తేవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. డిసి మిట్టపల్లి నరసింహారావు మాట్లాడుతూ తాను ఈ స్కూల్‌లోనే చదువుకున్నానని, 9,10 తరగతుల పిల్లలకు బుక్స్ ఇవ్వాలని నిర్ణయించుకుని ప్రతి ఏడాది బుక్స్ ఇస్తున్నానని టెన్త్ క్లాస్ పిల్లలకు అల్పాహారం ఇస్తున్నానని, అందరికీ బుక్స్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు విద్యార్దులు పదో తరగతిలో 10కి 10 మారు ్కలు తెచ్చుకున్న ప్రతి విద్యార్దికి రూ. 5వేల ఆర్దిక సహాయం చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో డిసి పులబాల వెంకటేశ్వర్లు, గుంటుపల్లి వెంకటేశ్వరరావు, హెచ్ ఎం ప్రభావతి, ఉపాధా ్యయుని ఉపాద్యాయులు, విద్యార్దినీ విద్యార్దులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు జాన్ సాహెబ్



**తల్లాడ, ఆగస్టు 4, ప్రభాతవార్త**

తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో షేక జాన్ సాహెబ్ సంస్మరణ సబ ఐలూరి రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సభకు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు పాల్గొని మాట్లాడుతూ కూలి,భూమి కోసం, దోపిడి విముక్తి కోసం సమ సమాజనిర్మాణం కోసం కుటుంబం అందించిన ఎర్రజెండాను తన చిన్ననాటి నుండి ఎన్ని కష్టాలు ఎదురైనా నేటి అవకాశవాద రాజకీయాల్లోను అంతిమ శ్వాస వరకు పార్టీ కోసం పనిచేసారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని నిత్యావసర వస్తువులపై పన్నులు వేసి ప్రజలపై అనేక బారాలు మోపుతున్నాచయని విద్యావైద్యం వ్యవసాయ రంగాల్ని ప్రైవేటికరించే కుట్ర జరుగుతున్నాయని అన్నారు దేశభక్తి పేరుతో మంతాల మధ్య చిచ్చు పెడుతున్నాయని, ప్రబుత్వ ఆస్తులను దేశవిదేశీ కార్పోరేటర్లకు కారుచౌకగా అమ్మేసు ్తన్నారని అన్నారు. మొత్తం వీటికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాడటమే జాన్ సాహెబ్‌కిచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, సేలం సత్యనారాయణ రెడ్డి,గుంటుపల్లి వెంకటయ్య, కల్లూరు మండల కమిటి సబ్యులు అంజయ్య, దూల జనార్ధన్, మతలావరపు నారాయణ, కట్ట దరగయ్య, షేక్ మదార్,పామర్తి సత్యం, ఐలూరి కోటిరెడ్డి, ఐలూరు శేషిరెడ్డి, ఐలూరు అనంతరెడ్డి, కట్టా చిన్న లక్ష్మయ్య, కొమ్మినేని ఆదినారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రామాలయం ప్రతిష్ఠలో ఎమ్మెల్యే సండ్ర పూజలు





**కల్లూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త**

మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ పాలెపు రామారావు పర్యవేక్షణలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమం ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పూర్ణకుంభంతో శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. యాగశాల పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటి వారికి ఎమ్మెల్యే సండ్ర రూ. 50 వేల రూపాయల విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ పాలెపు రామారావు మాట్లాడుతూ అంగరంగ వైభవంగా ముస్తాబైన సందర్భంగా ఆగస్టు 3 నుండి ఏడవ రోజు వరకు నిష్టనియమాలతో పేరు పేరునా నమస్కారాలు తెలియజేశారు. గ్రామంలో ఎప్పటినుంచో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం కట్టాలని చిరకాల కోరిక నెరవేర్చేందుకు, రామాలయానికి తోడ్పడ్డ దాతలకు, గ్రామస్థులకు, ఆలయకమిటీకి, సిబ్బంది, ప్రతి ఒక్కరికి ఆ దేవుడు ఆశీస్సులు ఉండాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. గ్రామం సస్యశ్యామలంగా, అష్టఐశ్వర్యాలతో, పిల్లాపాపల సుఖ సంతోషాలతో, గ్రామప్రజల అంతా నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా ఉండాలని శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడు మన గ్రామం శ్రీరామచంద్రుడు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు పసుమర్తి చందర్‌రావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, సర్పంచ్ నందిగామ ప్రసాద్, అంజి, ఆలయ కమిటీ సిబ్బంది, గ్రామస్థులు, భక్తజనం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏక రూప దుస్తులు పంపిణీ

**సత్తుపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని సధాశివునిపాలెం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పిటీసీ కూసంపూడి రామారావు హాజరై విద్యార్థులకు ఏకరూప దస్తులు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలుపనిచేయాలని ఆకాక్షించారు. ఈ ఏడాది పది ఫలితాలలో నూటికి నూరుశాతం ఫలితాలు సాధించిన సధాశివునిపాలెం ఉపాధ్యాయ బృంధాన్ని అభినందించారు.

అనంతరం ఎంపీపీ దొడ్డా హైమావతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, దుదుస్తులు అందిస్తుందని ఈ అవకాశాన్ని విద్యార్థినీ ,విద్యార్థులు సధ్వినియోగం చేసుకుంటూ భవిష్యత్‌లో ఉన్నత విద్యను అధిరోహించాలని ఆకాక్షించారు.

మండల విద్యాధికారి రాములు మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయ బృంధం కరోనా సమయంలో కూడా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద తీసుకున్నారని అన్నారు. ఆర్‌టీఓ ఆఫీస్‌లో రిటైర్డ్ ఉద్యోగి భీమిరెడ్డి కృష్ణారెడ్డి 9.8 మార్కులు సాధించిబి. హర్షిత కు రూ. 2 వేలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుంబూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కర్నేని వెంకటేశ్వరరావు, ఆళ్ల రమేష్, ఎస్ఎంసీ చైర్మన్ లంకా రోశయ్య, ఎం. రామకృష్ణారెడ్డి, పీఈటి శ్రీదేవి, ఎ. మల్లిఖార్జునరావు, నర్స య్య, ఆసీఫ్, ఇబ్రహీం, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**పెనుబల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త**




భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా 22వ మహాసభలో వైరాలో 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు జరగనున్నాయని ఈ మహాసభలకు పార్టీ కా ర్య క ర్త లు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ అన్నారు. 5వ తేదీ వైరాలో ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందని 6, 7 తేదీలలో జరగనున్న ప్రతినిధుల సభలో పార్టీ నిర్మాణం, గత కార్యక్రమాల సమీక్ష, సభలో పార్టీ నిర్మాణం, గత కార్యక్రమాల సమీక్ష, భవిష్యత్ కార్యక్రమాలపై చర్చ జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభల జయప్రదానికి ప్రజలు 5వ తేదీ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే సండ్ర శంకుస్థాపన



**పెనుబల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త**

మండల పరిధిలోని యడ్లబంజర్‌లో నిర్మిస్తున్న కోదండ రామాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గురువారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో నిర్మిస్తున్న దేవాలయానికి గ్రామ ప్రజలు అందరూ సహకరించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, గ్రామ పెద్దలు సోమరాజు సీతారామరావు, యడ్ల సుబ్బారావు, వీనబాబు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లతో తహాశీల్దార్ సమీక్ష



**కల్లూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త**

కల్లూరు మండల రేషన్ డీలర్ల సమావేశం తహాశీల్దార్ కార్యాలయంలో గురువారం జరిగింది. కల్లూరు మండలంలో రేషన్ షాప్‌ల ద్వారా లబ్దిదారులకు పంపిణీ అవుతున్న బియ్యంపై తహాశీల్దార్ సమీక్ష జరిపారు. అనంతరం మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు, జిల్లా రేషన్ డీలర్ల ఉపాధ్యక్షులు సింగిసాల ప్రసాద్ ఆధ్వర్యంలో తహాశీల్దార్ బాబ్జి ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు.



# రైతుల సంక్షేమం, మార్కెట్ అభివృద్ధే ధ్యేయంగా పని చేసా

## -వీడ్కోలు సమావేశంలో ఏఎంసి చైర్మన్ సెట్రంనాయక్

*నేలకొండపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:*

రైతుల సంక్షేమం, మార్కెట్ అభివృద్ధే ధ్యేయంగా పని చేసానని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వడ్తియా సెట్రంనాయక్ వెల్లడించారు. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వడ్తియా సెట్రంనాయక్, ఇతర పాలకవర్గం కమిటి సభ్యుల పదవీకాలం ముగిసి ంది. గురువారం స్దానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు వ్యవసాయ మార్కెట్ ఉద్యోగులు, సిబ్బంది మార్కెట్ కమిటి పాలకవర్గంకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో



మార్కెట్ కమిటి చైర్మన్ వడ్తియా సెట్రంనాయక్‌ను వ్యవసాయ మార్కెట్ ఉద్యోగులు, సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్బగా వడ్తియా సెట్రంనాయక్ మాట్లాడుతూ పాలేరు శాసనసభ్యుడు కందాల ఉపేందరరెడ్డి సహకారంతో వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి, రైతుల సంక్షేమం కోసం పని చేసానని ఆయన చెప్పారు. తమ పాలకవర్గంకు సహకరించిన పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డికి, మార్కెట్ అధికారులకు, సిబ్బందికి, రైతులకు, ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్‌చైర్మన్ కంజుల మోహనరెడ్డి, పాలకవర్గం సభ్యులు మార్తి యలమందరావు, బచ్చలకూరి శ్రీనివాసరావు, బంక మల్లయ్య, రామిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ జేఎంఎస్ పవన్‌కుమార్, డిఏవో పద్మ, వ్యవసాయ మార్కెట్ సెక్యూర్టీ సిబ్బంది మారగాని వీరబాబు, సన్నాయిల వీరభద్రం, ఆర్.సత్యనారాయణసింగ్, మార్తి శ్రీనివాసరావు, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## -జిల్లా వీఆర్ఏ జేఏసీ డిమాండ్ -కూసుమంచిలో వీఆర్ఏల భారీ ర్యాలీ
## - సంఘీభావం తెలిపిన టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు రామసహాయం మాధవీరెడ్డి

*కూసుమంచి ఆగస్టు 4 ప్రభాతవార్త*

విఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మె 11 రోజులకు చేరినా ప్రభుత్వం ఎంత మాత్రం స్పందించకపోవడానికి నిరసనగా పాలేరు నియోజకవర్గ మండలాల వీఆర్ఏలు సుమారు 250 మంది నియోజకవర్గ కేంద్రమైన కూసుమంచిలో తహశీల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రం అందించారు. ఈ ర్యాలీలో నియోజకవర్గ నాలుగు మండలాలే కాక ఖమ్మం అర్బన్, ముదిగొండ, వైరా నుండి కూడా వీఆర్ఏలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన పే స్కేల్, ప్రమోషన్, 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాల హామీలను వెంటనే నెరవేర్చాలని



నినదిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా జేఏసీ ఛైర్మన్ అజీజ్ మాట్లాడుతూ హామీలు పూర్తిగా నెరవేరేవరకు సమ్మెను విరమించేది లేదని, వీఆర్ఏలు అధైర్యపడవద్దని తొందర్లోనే ముఖ్యమంత్రి మనకు న్యాయం చేస్తారని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. జిల్లా జేఏసీ కన్వీనర్ అన్వర్‌పాషా, జిల్లా కో కన్వీనర్ భానోత్ రవికుమార్, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు మెంటం శ్రీను మాట్లాడారు. ర్యాలీకి మద్దతుగా టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు రామసహాయం మాధవిరెడ్డి, బిఎస్‌పి ఇంఛార్జి బుర్ర ఉపేందర్‌లు సమ్మెకు పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు సిఎం తక్షణమే స్పందించి మన సంఘాలతో చర్చించి హామీలను నెరవేర్చాలని నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో కూసుమంచి మండల అధ్యక్షులు ధారా శ్రీను, చిమట వీరబాబు, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు సైదులు, జానీ, కొండలరావు, నాగేశ్వరరావు, సంపత్, జ్యోతిబస్, నన్నేసాబ్, ఝాన్సీ, వెంకట్, పులుసు వెంకటేశ్వర్లు, బాలు, ఉపేందర్, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నట్లు వీఆర్ఏలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కందాళ



*కూసుమంచి ఆగస్టు 4 ప్రభాతవార్త*

మండలంలోని ఎమ్మెల్యే స్వగ్రామమైన రాజుపేటలో 24 డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను గురువారం ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు రాని లబ్ధిదారులు బాధపడవద్దని త్వరలోనే స్వంత ఇంటి స్థలం ఉన్న ఉన్న వారికి ప్రభుత్వం 3లక్షల రూపాయలు నగదు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వాసంశెట్టి అరుణ, ఎంపిటిసి మోదుగు వీరభద్రం, ఎంపిపి బానోత్ శ్రీనివాస్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, సొసైటీ ఛైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు, తెరాస మండల పార్టీ అధ్యక్షుడు వేముల వీరయ్య, ఆర్.ఎస్.ఎస్. అధ్యక్షుడు బానోత్ రాంకుమర్, చాట్ల పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు రాయల ఆర్థిక సహాయం



*నేలకొండపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:*

ఇటీవల నేలకొండపల్లి, ఆరెగూడెం గ్రామాలలో పలు అనారోగ్య కారణాలతో మృతి చెందిన పల్లపు వెంకటేశ్వర్లు, మామిడి సత్యం, తోకల లక్ష్మీ మృతులను పురస్కరించుకుని మృతుల కుటుంబాలకు జిల్లా కాంగ్రెస్ నాయకుడు రాయల నాగేశ్వరరావు గురువారం ఆర్థిక సహయం అందచేసారు.

ఒక్కో భాదిత కుటుంబానికి రూ.5వేలు చొప్పున ఆర్ధిక సహయంను ఆయా గ్రామాల కాంగ్రేస్ నాయకుల ద్వారా అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆరెగూడెం గ్రామ సర్పంచ్ దొనకొండ రామకృష్ణ, నేలకొండపల్లి గ్రామ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల కాంగ్రేస్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, వడ్డే జగన్, నిమ్మగడ్డ నగేష్, చట్టు శ్రీనివాస్, పాపయ్య, పుల్లయ్య, సురేష్ , నాగయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## 11వ రోజుకు చేరిన విఆర్ఏల నిరవధిక సమ్మె

*నేలకొండపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:*



తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విఆర్ఏల జాయింట్ యాక్షన్ మండల కమిటి ఆధ్వర్యంలో విఆర్ఏలు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 11వ రోజుకు చేరింది. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విఆర్ఏలు రాజేశ్వరపురం గ్రామంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు వినతిపత్రం అందచేసారు. విఆర్ఏల పేస్కేల్ అమలు చేయాలని, అర్హత కల్గిన విఆర్ఏలకు పదోన్నతి ఇవ్వాలని, 55 ఏళ్ళు పైబడిన విఆర్ఏల వారసులకు ఉద్యోగం ఇస్తూ రిటైర్‌మెంట్ బెలిఫిట్స్ కల్పించాలని విఆర్ఏలు నినాధాలు చేసారు. ఈ నిరవధిక సమ్మెలో విఆర్ఏల జాయింట్ యాక్షన్ కమిటి జిల్లా ఉపాధ్యక్షుడు దేశబోయిన నాగుల్‌మీరా, మండల కమిటి అధ్యక్షుడు పసుపులేటి సైదులు, మండల నాయకులు సోందు, నరేష్, పద్మ,ఆదినారాయణ, కే.పుల్లయ్య, ఎం.సంతోష్‌కుమార్, కే.గురుస్వామి, శ్రీనివాసరావు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం



*నేలకొండపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:*

పిఎస్సార్ సెంటర్ నందు గురువారం కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రేస్, యూత్ కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా, రాస్తారోకో ఆంధోళన నిర్వహించారు. కాంగ్రేస్ పార్టీకి ద్రోహం చేసి, కాంగ్రేస్ నేతలను ధూషిస్తూ బిజేపి పార్టీలోకి వెళ్తున్న మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి దిష్టిబొమ్మను వారు దగ్దం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల కాంగ్రేస్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, జెర్రిపోతుల సత్యనారాయణ, వడ్డే జగన్, భూక్య చిన్ననాయక్, జిల్లపల్లి నాగేశ్వరరావు, గుండా బ్రహ్మం, రాచకొండ అయ్యప్ప, మదార్, శ్రీనాధ్, ఖాజామియా, బుచ్చయ్య, లింగం శ్రీను, వెంకన్న, విజయ్, వీరబాబు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 16వ రోజుకు చేరిన రిలేనిరాహారదీక్షలు



*నేలకొండపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:*

ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ నేలకొండపల్లి మండల ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ కమిటి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు స్దానిక పిఎస్సార్ సెంటర్ నందు చేపట్టిన రిలేనిరాహారదీక్షలు గురువారం నాటికి పదహారవ రోజుకు చేరాయి. ఈ రిలేనిరాహారదీక్షల శిభిరాన్ని బోదులబండ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటి అధ్యక్షుడు పొట్టపింజర ఆదాం ప్రారంభించారు. ఈ శిభిరంలో ఎమ్మెస్పీ పాలేరు డివిజన్ కోకన్వీనర్ పగిడికత్తుల ఈదయ్య, మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ వడ్లమూడి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. ఈ రిలేనిరాహారదీక్ష శిభిరంలో ఎమ్మార్పీఎస్ బోదులబండ గ్రామ కమిటి నాయకులు పొట్టపింజర నాగులు, ఏసు, మాతంగి ఉపేందర్, వేల్పుల వెంకయ్య, పొట్టపింజర మోహన్‌రావు, కుక్కల మరియమ్మ, వడ్లమూడి ప్రసాదరావు, మాదిగ యువసేన మండల నాయకుడు గుండెపోగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీయువతను ఉద్యోగులుగా తీర్చిదిద్దాలన్నదే సంకల్పం

- యువతకు రేగా ట్రస్టు ఆధ్వర్యంలో ఎస్సై,కానిస్టేబుల్ ఉద్యోగం కోసం ప్రత్యేక శిక్షణ
- ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు04:

పినపాక ఏజెన్సీలోని నిరుద్యోగ యువతను ఉద్యోగులుగా తీర్చిదిద్దాలన్నదే సంకల్పమని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురు వారం హైదరాబాద్‌లో రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్సీ రెడ్డి అకాడమీ నందు ఎస్సై, కానిస్టేబుల్ ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎస్సై, కానిస్టేబుల్, గ్రూప్3, గ్రూప్4, ఇతర పోటీ పరీక్షలకు శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగ ప్రకటనతో





పోటీ పరీక్షల శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ రేగా

పినపాక నియోజక వర్గంలోని సుమారు 25 మంది విద్యార్థులను రేగా ట్రస్టు ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. ప్రతి నెల రూ. 2.20లక్షలు అకాడమీకి చెల్లిస్తున్నామని, ఐదునెలల పాటు ట్రస్టు నుంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టుదల, క్రమశిక్షణతో యువత ముందుకు సాగాలని ఖచ్చితంగా అందరూ ఉద్యోగాలు సాధిస్తారనే నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ రాజు, పీఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## క్లరికల్ సిబ్బంది సేవలు అభినందనీయం

-మణుగూరు ఏరియా జీఎం జక్కం రమేష్

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు04:



మణుగూరు ఏరియా కీర్తి ప్రతిష్టలకు పరోక్షంగా సహాయ సహకారాలు అందజేస్తున్న క్లరికల్ సిబ్బంది సేవలు అభినందనీయమని ఏరియా జీఎం జక్కం రమేష్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా మినిస్టీరియల్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన దాసి వీరభద్రయ్యతో పాటు నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమస్యలు పరిష్కరించడంలో అసోసియేషన్ కృషి చేస్తూ ఉద్యోగుల ఆదరాభిమానాలు చూరగొనాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్‌ప్రెసిడెంట్ ఈ.రాములు, సెక్రటరీ ఎండీ.హబీబ్, జాయింట్ సెక్రటరీ ఎం.రాజయ్య, ట్రెజరర్ జె.చంద్రు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఎం.లాలు, కె.వినూత, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా యు.నర్సింగరావు, ఎం.సదానందం, ఎన్‌వీ.రావు, తుకారామ్, గాలీబ్‌పాషా, రాంచందర్, యేసుదాస్, ప్రసాద్, వెంకటేశ్వరరావు, శ్రీహరినాయక్, చీఫ్ అడ్వైజర్స్ ఆర్.రాంబాబు, టి.గురుప్రసాద్, ఎండీ.షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న పెట్రోల్‌బంకులను త్వరితగతిన నిర్వహణలోకి తీసుకురండి

-ఐటిడిఏ పీవో గౌతమ్‌పొట్రూ

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని ఐటీడీఏ కార్యాలయంలో డివిజనల్ మేనేజర్, జీసీసీ మేనేజర్లు మరియు బీపీసీఎల్ అండ్ హెచ్‌పీసీఎల్ సేల్ ఆఫీసర్ల మీటింగ్ నిర్వహించి మీటింగ్ నందు హెచ్‌పీసీఎల్ వారిని చిన్నబండిరేవు గురించి చర్చించి అట్టి బంకు పనులను వెంటనే ప్రారంభించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా బీపీసీఎల్ వారిని చర్చించి వారు రామానుజవరం (మణుగూరు), ధర్మాపురం (ఎల్లందు) పెట్రోల్ బంకుల నిర్మాణం పూర్తిగా జరిపి ఈ నెల ఆఖరిలోగా ప్రారంభించుటకు ఆదేశాలు జారీ చేశారు. డివిజనల్ మేనేజర్ మరియు జీసీసీ మేనేజర్ల రివ్యూ నందు ప్రస్తుతం నడపబడుతున్న ములకలపల్లి, గుండాల, దమ్మపేట మరియు అన్నపురెడ్డిపల్లి బంకుల సేల్స్ మరియు ప్రాఫిట్ అండ్ లాస్ అకౌంట్స్ గురించి చర్చించారు. జీసీసీ ద్వారా గిరిజన వసతి గృహాలకు సరఫరా చేయబడుతున్న వస్తువుల నాణ్యత గురించి మరియు వాటి సరఫరా గురించి చర్చించారు. జీసీసీ డిఆర్‌డిపోల అమ్మకాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజనల్ మేనేజర్ కుంజా వాణి, పాల్వంచ జీసీసీ మేనేజర్ వై.వీరభద్రస్వామి, మణుగూరు జీసీసీ మేనేజర్ బి.దావ్యేడు, భద్రాచలం జీసీసీ మేనేజర్ జీ.శంకర్, దమ్మపేట జీసీసీ మేనేజర్ ఎస్.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం పెట్టాలి

- సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియను తహసీల్దార్లు తనిఖీలు చేయాలి
- జిల్లా కలెక్టరన దురిశెట్టి అనుదీప్

కొత్తగూడెం, ఆగస్టు 4 - ప్రభాతవార్త:



రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం పెడుతున్న ఆహారాలను, పరిసరాలు, పరిశుభ్రతకు పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలని, విద్యార్థులతో కలిసి భోజనాలు చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో అన్ని శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియను తహసీల్దార్లు తనిఖీలు చేపట్టాలని చెప్పారు.



సీఎంఆర్ మిల్లింగ్ 3 వేల మెట్రిక్ టన్నుల వరకు ఉందని, ప్రతీ రోజు మిల్లింగ్ ప్రక్రియను పర్యవేక్షణకు నాయబ్ తహసీల్దార్లను పర్యవేక్షణకు నియమించాలని తహసీల్దార్లకు సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం పెడుతున్న ఆహారాలు, పరిసరాలు పరిశుభ్రత, పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలని, విద్యార్థులతో కలిసి భోజనాలు చేయాలని చెప్పారు. చంద్రుగొండ ఎస్సీ వసతి గృహంలో వరద రావడం వల్లకారణాలను అడిగి తెలుసుకొని అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూడాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. జీవో నంబర్ 76 ప్రకారం గురువారం వరకు కొత్తగూడెంలో 487, ఇల్లెందులో 135 ధరఖాస్తులు వచ్చాయని, టీములు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విచారణ ప్రక్రియను నిర్వహించి అర్హులకు పట్టాలు జారీ చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్‌రెడ్డి, పీఆర్ ఈఈ సుధాకర్, డీఆర్‌వోఅశోక్ చక్రవర్తి, ఆర్డీవో స్వర్ణలత, ఎఫ్‌డీవో అప్పయ్య, ఏవో గన్యా నాయక్‌లు పాల్గొన్నారు.

## ఫోర్‌వీల్ కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేసిన మంత్రి పువ్వాడ

కార్పొరేషన్ ఆగస్టు 4 ప్రభాతవార్త



ఖమ్మం ం మామిళ్లగూడెం నందు హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ నందు దీర్ఘకాలికంగా ట్రాన్స్ పోర్ట్ వెహికల్స్ నడుపుతున్న మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులకు ట్రాన్స్ పోర్ట్ ఫోర్‌వీల్ కార్మికులకు రూపొందించిన గుర్తింపు కార్డులను రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం పంపిణీ చేశారు. అనంతరం కలకత్తా కళాకారులచే రూపొందించబడిన ప్రకృతి సిద్ధమైన గణపతి విగ్రహాల యూనిట్ (మట్టి వినాయక విగ్రహాలు)లను మంత్రి పువ్వాడ ప్రారంభించారు. మేయర్ పునుకొల్లు నీరజ, ఏఎంసీ ఛైర్మన్ లక్ష్మీప్రసన్న, వైస్ ఛైర్మన్ కొంటెముక్కల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ కమర్తపు మురళి, నాయకులు నున్నా మాధవరావు, పాషా, టీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ కార్పొరేటర్ తోట రామారావు పాల్గొన్నారు.

# నేడు శ్రావణ శుక్రవారం .. లక్ష్మీదేవీ వ్రతం

-మహిళలకు అత్యంత ప్రాముఖ్యమైన రోజు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

హిందూ సాంప్రదాయానికి ప్రాముఖ్యతను ఇచ్చే అత్యంత ముఖ్యమైన రాష్ట్రాలలో తెలుగు రాష్ట్రాలు ముందుంటాయి. మన తెలుగు రాష్ట్రాలలో ప్రతి నెలలో ఏదో ఒక ప్రాధాన్యతతో కూడిన పండుగలు ఉంటాయి. ఈ నేపథ్యంలో జూలై 28వ తేదీన ఆషాడ మాసం పూర్తి అయ్యి 29వ తేదీన శ్రావణమాసంలో అడుగుపెట్టింది. శ్రావణమాసంలో మొదటి శుక్రవారం ఎంతో విశిష్టతతో కూడుకున్నది. శ్రావణా నక్షత్రంతో పౌర్ణమి చంద్రుడితో కూడిన మాసం కాబట్టి దీనికి శ్రావణమాసం అని పేరొచ్చింది. శ్రీమహావిష్ణువు జన్మనక్షత్రం కూడా శ్రవణ నక్షత్రమే అందుకే దీనిని శ్రీలక్ష్మీనారాయణమాసంగా భావిస్తారు. ఈ నెలలో సోమ, మంగళ, శుక్ర వారాలు నోములు, వ్రతాలతో దాదాపు నెల రోజుల పాటు ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని ఉంటుంది. ఈ నెలలో శ్రావణ మంగళవారం రోజున మంగళగౌరీ వ్రతం నిర్వహిస్తారు. హిందూ పురాణాల ప్రకారం శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారాన్ని శ్రావణ శుక్రవారంగా పరిగణిస్తారు. ఈ సమయంలో మంగళగౌరీ దేవిని కలశ రూపంలో ప్రతిష్టించి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజకు రకరకాల పిండి వంటలు తయారు చేసి వాటితో పాటు పండ్లను కలశం ముందు ఉంచి అమ్మవారిని పూలతో అలంకరించి ముత్తైదువులను ఆహ్వానించి భక్తి శ్రద్ధలతో వ్రతాన్ని ఆచరిస్తారు. ఈ నెలలో అన్నిటికంటే ముఖ్యమైనది లక్ష్మీదేవీపూజ. మహాలక్ష్మికి వివాహితులు ప్రత్యేక



పూజలు చేయడం వలన తమ కుటుంబం ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో తులతూగాలని కోరుకుంటారు. లక్ష్మీదేవీ పూజిస్తే ప్రతి ఒక్కరు కేవలం సిరిసంపదలు మాత్రమే చేకూరుతాయని అనుకుంటారు. కానీ లక్ష్మీదేవీ అంటే ధైర్యం, విద్య, జ్ఞానం, విజయం, వరపతి, గుణం, సంతాన వంటి కోరికలన్ని నెరవేర్చే దేవతామ్మవారిని అనేకమంది మహిళలు ఆరాధిస్తారు. ఏ కుటుంబంలో అయితే మహిళలు ఇంటిని శుభ్రంగా శాంతంగా ఉండేలా చూసుకుంటారో అటువంటి వారి ఇండ్లలో కోరిన కోరికలు విజయవంతంగా నెరవేరుస్తాయని నమ్మకం. నేడు ఉదయం నుండే మహిళలు ఉపవాసంతో భక్తి శ్రద్ధలతో శ్రావణశుక్రవారం వ్రతాన్ని ఆచరిస్తారు.